Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 133 విశాఖపట్నం, 03 మార్చి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

3216 టిడ్కో గృహాలలో ఒకేసారి గృహప్రవేశం

టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పద్మనాభ నగర్, కొమ్మాది, మంత్రి పాలెం, పెద గంట్యాడ మరియు దువ్వాడ ప్రాంతాలలో 230.68 కోట్లతో నిర్మించిన 3216 గృహాలు అందులో 192 గృహాలు కేవలం ఒక్క రూపాయికే లబ్ధిదారులకు అందించి ఏక కాలంలో 800 మంది లబ్ధిదారులతో కలిసి ఒక ప్రత్యేక సత్యనారాయణ స్వామి వ్రతం చేయించి పండుగ వాతావరణంలో సామూహిక గృహ ప్రవేశాలు జరిపి మాజీ టీటీడీ చైర్మన్ మరియు రాజ్య సభ సభ్యులు,పెద్దలు వై.వి.సుబ్బారెడ్డి, విశాఖ పశ్చిమ నియోజక వర్గ సమన్వయ కర్త, విశాఖ డెయిరీ ఛైర్మన్ అడారి ఆనంద్ గారు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్‌కి, ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు,టిడ్కో బోర్డ్ డైరెక్టర్స్ కు, అధికారులు అందరికీ ఘనస్వాగతం పలుకుతూ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టిడ్కో లబ్ధిదారులు.

నేడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో పద్మనాభ నగర్, కొమ్మాది, మంత్రిపాలెం,పెద గంట్యాడ మరియు దువ్వాడ ప్రాంతాలలో 3216 గృహప్రవేశాలు జరిగిన పట్టణాలలో 39 వ పట్టణంగా మొత్తంగా కలిపి 1,21,368 అందులో సుమారుగా రాష్ట్రం మొత్తం మీద 65,000 వేలు టిడ్కో గృహాలను ఉచితంగా అందించి నేడు ఈ ప్రాంతాలలో 192 గృహాలు ఒక్క రూపాయికే అందించి 12 కోట్ల 76 లక్షల 80 వేల రూపాయలు మేర ఇక్కడి లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం అందించడం జరిగింది.

పేదలకు సామాజిక గౌరవం కల్పించిన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి హార్దద్వనాల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న ఫ్లెక్సీకు పూలభిషేకంచేసారు టిడ్కో లబ్ధిదారులు.

ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిథి నేటి ప్రారంభకులు వై.వి.సుబ్బారెడ్డి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సుమారుగా 15లక్షలు విలువ చేసే సొంత ఆస్తిని ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అక్కా చెల్లెమ్మల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా అందజేస్తూ రాష్ట్రము మొత్తము మీద 1,43,600 మంది 300 చదరపు అడుగుల ఇళ్ళు లబ్ధిదారులకు మోపిన ఆర్థిక భారాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ నేడు ఆ లబ్ధిదారులకు కేవలం ఒక్క రూపాయికే అన్ని హక్కులతో ఇళ్ళు ఇవ్వడం ద్వారా 9406 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనము చేకూర్చడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గత ప్రభుత్వం మోపిన ఆర్థిక భారములో 2.62 లక్షల మంది టిడ్కో లబ్ధిదారులకు సబ్సిడీల రూపములో 11672 కోట్లు,ముందస్తు

(మిగతా 2లో)

ఏపీలో పాత్తులపై బీజేపీ కసరత్తు

ఏపీలో ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఎన్నికల్లో పొత్తుల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. టీడీపీ, జనసేన ఇప్పటికే తమ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించాయి. బీజేపీ తమతో కలిసి వస్తుందని రెండు పార్టీలు భావిస్తున్నాయి. ఈ సమయంలోనే బీజేపీ వైఖరి పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీ ముఖ్య నేతలు విజయవాడ చేరుకున్నారు. పొత్తుల పైన ఆ నేతలు ఇస్తున్న సంకేతాలు రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి.

బీజేపీ కసరత్తు : ఏపీలో పొత్తుల పైన బీజేపీ ఇస్తున్న సంకేతాల అర్థం ఏంటి. బీజేపీ ముఖ్యనేత శివప్రకాశ్ ఏపీ నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. అటు టీడీపీ,జనసేనతో బీజేపీ పొత్తు పైన వేచి చూస్తున్న సమయంలోనే ఇటు అభ్యర్థుల కసరత్తు పైన కాషాయం పార్టీ మొదలు పెట్టింది. పార్టీ నుంచి వస్తున్న ఆదేశాలతో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను బీజేపీ మొదలు పెట్టింది. పొత్తులు ఎలా ఉన్నా సొంతంగా పోటీ చేసే అవకాశాల పైన అధ్యయనం చేస్తోంది. పార్టీ నేతలతో పొత్తుల పైన ఆరా తీస్తూనే..సొంతంగా పోటీ చేయటం పైన ఫోకస్ చేసింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటికే 2,500 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు.

పార్టీ అభ్యర్థుల ఎంపిక : శివప్రకాష్ జీ ఆధ్వర్యంలో ఈ రోజు, రేపు ఉమ్మడి జిల్లాల వారీగా సమావేశాలను బీజేపీ నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి ప్రతి జిల్లా నుంచి ఆరుగురు ముఖ్యనేతలు హాజరు కాబోతున్నారు. వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత ఒక్కో సెగ్మెంట్ నుంచి ముగ్గురిని ఎంపిక చేసి పార్టీ సెంట్రల్ కమిటీకి నివేదించనున్నారు. రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం..సామాజిక సమీకరణాల పైన బీజేపీ పూర్తిగా ఫోకస్ చేసింది. పార్టీలో నేతల సూచనలు, సర్వేల ఆధారంగా ముందుకు వెళ్తోంది. పార్టీ భవిష్యత్ కు మేలు చేసే నిర్ణయాలే జాతీయ నాయకత్వం తీసుకుంటుందని స్పష్టం చేసింది. ఈ సమయంలోనే పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేసారు.

(మిగతా 2లో)

చంద్రబాబుతో ప్రశాంత్ కిషోర్ భేటీ

ఏపీలో ఎన్నికలు పార్టీల అధినేతలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన తమ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసాయి. బీజేపీ తమతో కలిసి వస్తుందని రెండు పార్టీలు భావిస్తున్నాయి. బీజేపీ ఆలోచన భిన్నంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ సమయంలోనే టీడీపీ అధినేత చంద్రబాబుతో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ భేటీ అయ్యారు. జగన్ కు ధీటుగా సంక్షేమ పథకాలు, ప్రచారంతో పాటుగా..అభ్యర్థుల విషయంలోనూ కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

(మిగతా 2లో)

సీఏఏ త్వరలో అమల్లోకి రానుందా ?

వైరల్‌గా అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కార్ల నంబర్ ప్లేట్లు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం త్వరలో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయబోతోందనే ఊహాగానాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. దీనికి కారణం కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌ల కార్లకు ఉన్న నంబర్ ప్లేట్లు.

ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన భాజపా ఎన్నికల సంఘం సమావేశానికి హాజరైన హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ల కారు నంబరు ప్లేట్లపై ఉన్న సంఖ్యల మధ్యలో సీఏఏ అని ఉండడంతో ప్రభుత్వం త్వరలో ఈ చట్టాన్ని అమలు చేయబోతున్నట్లు సంకేతాలు ఇస్తోందా అనే ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.

లోక్‌సభ ఎన్నికలకు ముందే 2019లో రూపొందించిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేస్తామని

(మిగతా 2లో)

1000 అమృత్ భారత్ రైళ్ల తయారీ..: రైల్వే మంత్రి

అమృత్ భారత్ రైళ్లు.. విశేషాలివే

రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వే దాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్ల'ను తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. 'పీటీఐ' వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా-హావ్‌డా నగరాలను కలుపుతూ.. దేశంలోనే తొలిసారి నదీగర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

"భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ.454 ఖర్చుతో 1,000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి" అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎగుమతి ప్రారంభమవుతుందన్నారు. "యువతలో 'వందే భారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టాలెక్కుతోంది. రాబోయే కొన్నేళ్లలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారుచేస్తాం" అని వెల్లడించారు.

కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ మెట్రో' కారిడార్ (మెట్రో లైన్-2)'లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్, పశ్చిమతీరంలో హావ్‌డా మెట్రోస్టేషన్‌లు నిర్మించారు. ఈ రెండింటిని

(మిగతా 2లో)

పల్స్ పోలియో అవగాహనకై ప్రచార రథాలు ప్రారంభించిన అదనపు కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు పల్స్ పోలియో చుక్కలపై అవగాహన కొరకు ప్రచార రథాలను ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పోలియో చుక్కల అవగాహన కొరకు 25 ప్రచార రథాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో 8 జోన్లలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు నేడు మార్చి 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలు పై నిస్తుత ప్రచారం చేసేందుకు 25 ప్రచార రథాలను ప్రారంభించామని వీటిని 8 జోన్ల పరిధిలో ప్రతి

(మిగతా 2లో)

ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి 2024-25 ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 164 ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా పరీక్షా కేంద్రాల్లో ఆదర్శ పాఠశాలల్లోనే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఐదో తరగతి స్థాయి సిలబస్‌తో తెలుగు లేదా ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా మోడల్ స్కూళ్లలో ప్రవేశాలు కల్పిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే విద్యాబోధన జరుగుతుంది.

అర్హతలు ఏం ఉండాలంటే..

ఆసక్తి కలిగిన విద్యార్థులు తప్పనిసరిగా సెప్టెంబర్ 1, 2009 నుంచి ఆగస్టు 31, 2013

(మిగతా 2లో)

ఓటర్ల జాబితాలో అక్రమాలు : నిమ్మగడ్డ

విజయవాడ: ఏపీలో ప్రజాస్వామ్యానికి ఇది పరీక్షా సమయమని సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ అన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాలలో సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళాజాత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఏపీలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడిందని.. పార్టీ, ప్రభుత్వం మధ్య గీత చెదిరిపోయిందన్నారు. ప్రస్తుత ఓటర్ల జాబితా రూపకల్పనలో చోటుచేసుకున్న అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు.

'ఏపీలో ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా ఉంది. ఈ విషయంలో పార్టీ నీడ ప్రభుత్వంపై పడకూడదు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు త్వరలో హైకోర్టును ఆశ్రయించనున్నాం. ఎన్నికల అక్రమాలకు ఏపీ ప్రయోగశాలగా కాదు.. వర్తమానీగా మారింది. ప్రజల్లో చైతన్యం ఉద్యమంగా మారాలి. మనదైన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఓటు ఒక సాధనం. నేటి యువత ఏది మంచి.. ఏది చెడో తెలుసుకోవాలి. మెరుగైన సమాజానికి యువత తన వంతు పాత్ర పోషించాలి" అని నిమ్మగడ్డ పిలుపునిచ్చారు..

చోడవరంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం

చోడవరం, (విశాఖ సమాచారమ్): శనివారం ఉదయం చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మరో 40 రోజుల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో వారికి సంబంధించిన ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు.

పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఈ రోజు డిప్లొమా విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రులు పిల్లల యెడల భాద్యత పహించవలసిన అవసరం వున్నదని తెలియజేసారు .పిల్లల భవిషత్తును ఉన్నతముగా అలోచించి ముందడుగు వేయాలని వారి అవసరాలకు తగినట్లుగా శ్రద్ధ చూపాలని ఎప్పటికప్పుడు పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని హెచ్చరించారు .లేకపోతె చెడు మార్గాన వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .వైకుంఠ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల చదువు గురించి ఎప్పటికప్పుడు అధ్యాపకులను అడిగి తెలుసుకొని దానికి తగినట్లుగాకార్యాచరణ చేసుకోవా లని చెప్పారు . డిప్లొమా కో - ఆర్డినేటర్ యెన్.సరితా రాణి ,డిప్లొమా చదువు ,పరీక్షా విధానం ,ప్రాధాన్యత వున్నత విద్య గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్. కె.సుజాత ,డాక్టర్ పూర్ణాప్రియ ,డాక్టర్ గోపాలమ్మ అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాంగం

ఆదివారం 03-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: బ. సప్తమి తె. 03.34
నక్షత్రం	: విశాఖ ఉ. 10.32
వర్జ్యం	: ప. 02.39 ల 04.19

శ్రీ సీతారాముల ఆలయ పునఃప్రారంభం

అమ్మతావురం, (విశాఖ సమాచారమ్): మండలం తంతడి గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ సీతారాముల వారి ఆలయం విగ్రహ ప్రతిష్ఠ కోసం శనివారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం,వాస్తు మండపా రాధన,విగ్రహాల సంప్రోక్షణ,వాస్తు హోమం జరిపించారు. ఆదివారం ఉదయం 8.00గం.ల నుండి మండప దేవతలకు పూజా కార్యక్రమాలు,ఉదయం 9.28 ఖండ గంటలకు శ్రీ గణపతి,శ్రీ కృష్ణమూర్తి వారి విగ్రహాలు ప్రాణప్రతిష్ఠ,శ్రీ సీతారాముల వారి కళ్యాణం, పూజాకార్యక్రమాలు జరుగనాయని,మధ్యాహ్నం బారీ అన్నసమారాధన ఉంటుందని,సాయంత్రం 5 గంటల నుండి కోలాటం,తప్పెడుగుళ్లు, సేవగరిడి మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శంపబడతాయని కమిటీ పెద్దలు తెలియజేసారు.'' సమరసత సేవా ఫౌండేషన్'' యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, అమ్మతావురం మండల కో-కన్వీనర్ చోడపల్లి సత్యం, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పార్టీకు జగన్మోహన్ రెడ్డి కు ఋణపడి ఉంటాను.... శీరం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం లో స్వామి ని దర్శనం చేసుకునుటకు విచ్చేసిన వై ఎస్ ఆర్ పార్టీ మండలం అధ్యక్షులు శీరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ నాకూ ప్రమదము జరిగిన తరువాత పునర్జన్మ ప్రసాదించిన వైస్సార్సీపీ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు మంత్రి అమర్నాథ్ కు ఎమ్మెల్యే గొల్ల బాబురావు కు చిక్కాల రామారావు తదితర నాయకులు కు మండల నాయకులు కు కార్యకర్తలు కు ప్రత్యేకంగా హృదయ ధన్యవాదములు తెలియజేస్తున్నాను అలాగే పార్టీ కు ఋణ పడిఉంటానని తెలిపారు అలానే స్వామి 100కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం అర్చకులు శాస్త్రోక్తం గా పూజలు చేసి తీర్థ ప్రసాదంలు ఇచ్చి దీవనలు అందజేశారు వీరి వెంట మండలం నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు వారిలో చిక్కాల రామారావు సూరకానుల గోవిందు వెలగ బాబ్జి నల్లల బ్రదర్స్ కరణం ఈశ్వరరావు శేషారత్నం బాబురావు లొడగల చంద్రరావు గొర్ల బాబురావు వై తాతబాబు మనబాల తాతారావు కే నానాజి వియ్యపు శ్రీను పల్లా చిన్నప్పాయి పీక్క, నూకరాజు బచ్చల రాజు మొల్లి శ్రీను

దేవర సత్తిబాబు తదితరులున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన విశాఖపట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ పక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి రాడిసన్ బ్లూ హోటల్, వి-కన్వెన్షన్ హాళ్లను శనివారం ఆయన పరిశీలించారు. విజన్ వైజాగ్ పేరుతో రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహించే కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల నుంచి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు హాజరుకానున్నారని దానికి సంబంధించిన ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వారికి రవాణా, భోజన వసతి, ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి రాక, సమావేశం నిర్వాహణ, పారిశ్రామిక వేత్తలతో పరిచయ కార్యక్రమం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలెక్టర్ చర్చించారు.

అనంతరం రాడిసన్ బ్లూ హోటల్ నుంచి ఏఎం పాలెంలోని వి-కన్వెన్షన్ హాలుకు చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితిని గమనించారు.

స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంటు, సీడాప్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ప్రత్యేక కార్యక్రమాన్ని వి- కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యువతో పరిచయ కార్యక్రమం అనంతరం జరిగే ఇతర కార్యక్రమాల షెడ్యూల్పై పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులతో సమీక్షించారు. అక్కడ నుంచి రుషికొండ హరిత రిసార్ట్ సమీపంలో ఉన్న హెలిప్యాడ్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి రాడిసన్ బ్లూ హోటల్, వి- కన్వెన్షన్ హాలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకొనే రూట్ మ్యాప్ గురించి చర్చించారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవార్ని దర్శించుకున్న మాజీ ఎంపి బొత్స ఝాన్సీ, గుడివాడ అమర్నాథ్, వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర వాసుల ఇలవెల్పు అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ ఇన్చార్జి,మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్కుమార్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ మాట్లాడుతూ సిఎం జగన్తో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సుఖంగా ఉండాలని కోరినట్లు చెప్పారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ తాను విశాఖ వాసినేని, ఇక్కడి పరిస్థితులు, సమస్యలు అన్నింటిపై తనకు పూర్తి అవగాహణ ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపొందేందుకు తామంతా శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

3216 టిడ్కో గృహాలలో ఒకేసారి గృహప్రవేశం

వాటా ధనము చెల్లింపులో యాభై శాతం రాయితీగా 482 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపములో 1200 కోట్లు, పాటు,మౌలిక వసతులకు మరో 3247 కోట్ల రూపాయలు, సబ్సిడీ మొత్తంగా చూస్తే 16,601కోట్ల భారాన్ని ప్రభుత్వమే బరించే విధముగా మీరు ఆశీర్వదించిన మన జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేయడం జరిగింది.

ఈ గృహ ప్రవేశాలు పండుగ కు విచ్చేసిన సమన్వకర్త అదారి ఆనంద్ మాట్లాడుతూ ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఈ ప్రభుత్వం ధ్యేయమని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ప్రజలందరి విజయమని అభివర్ణిస్తూ.. ఇటువంటి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు,దీవనలు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.

ప్రారంభించిన గృహాలలో గౌరవ.ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్దిదారులకు నూతన వస్త్రాలు అందజేయుట జరిగింది.

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగముగా టిడ్కో చైర్మన్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ,టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు సంబందించి చేకూరినటువంటి ఆర్థిక ప్రయోజనం మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రికి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సుపరింటెండెంగ్ ఇంజనీర్ శ్రీ.డి.నరసింహామూర్తి గారు,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.డి.సుధాకర్ గారు,ప్రాజెక్ట్ డైరెక్టర్ యూ.సి.డి.శ్రీ.కే.వి.పాపు నాయుడు గారు,డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.ఉమా మహేశ్వరి గారు,శ్రీమతి.సంధ్య గారు, యూ.సి.డి.సిబ్బంది,సి.ఎల్.టి.సి మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీలో పాత్తులపై బీజేపీ తాజా సంకేతాలు

పొత్తుల పైన పార్టీ నాయకత్వానిదే తుది నిర్ణయమని చెప్పారు. పొత్తుల పై తేల్చే వరకూ తాము అన్ని స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తున్నామని స్పష్టం చేసారు.

బీజేపీ డిసైడ్ అయింది : ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని జిల్లా నేతలు పార్టీ నాయకత్వం మార్గనిర్దేశం చేసింది. ప్రజా పోరు యాత్రలతో మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించింది. ఒక్కో నియోజకవర్గానికి ముగ్గురు అభ్యర్థుల చొప్పున స్క్రీనింగ్ చేసి పార్టీ నాయకత్వానికి రాష్ట్ర నేతలు పంపుతున్నారు. దీని పైన పార్టీ ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ కసరత్తు చేస్తోంది. ఆ తరువాత పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఏపీలో అభ్యర్థుల పైన నిర్ణయం తీసుకోనుంది. వరునగా ఎంపీ అభ్యర్థుల ఖరారు పైన పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇక..పొత్తుల పైన ఒకటి రెండు రోజుల్లోనే అధికారికంగా బీజేపీ స్పష్టత ఇవ్వనుంది. ఈ కసరత్తు ద్వారా సీట్ల కోసం ఒత్తిడి పెంచుతోంది..లేక ఒంటరి పోరుకే సిద్ధమైందా అనేది మరో రెండు రోజుల్లో తేలిపోనుంది.

చంద్రబాబు తో ప్రశాంత్ కిషోర్ భేటీ

కీలక మంతనాలు: ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబు ప్రతీ నిర్ణయం అచి తూచి తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చేయనంత కసరత్తు చేసినట్లు వెల్లడించారు. తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ఖరారు చేసారు. పొత్తులో భాగంగా జనసేనకు 24 సీట్లు కేటాయించారు. బీజేపీతో పొత్తు పైన చర్చలు జరిగినా..ఆ పార్టీ నిర్ణయం ఏంటనేది అధికారికంగా స్పష్టత రాలేదు. బీజేపీ ఒంటరి పోరుకే సిద్ధం అవుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో, రెండో జాబితా పైన చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. ఈ సమయంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తాజాగా చంద్రబాబుతో భేటి అయ్యారు. దాదాపు నాలుగు గంటల పాటు వీరిద్దరి సమావేశం జరిగింది.

జాబితాపై కసరత్తు: పొత్తులో జనసేనకు కేటాయించిన సీట్లను మినహాయిస్తే మరో 57 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ పొత్తుకు ముందుకు వస్తే ఆ పార్టీకి కేటాయించాల్సిన సీట్ల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బీజేపీ పొత్తుకు నిరాకరిస్తే జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది. తాజాగా ప్రశాంత్ కిశోర్ భేటీలో ప్రధానంగా జగన్ అమలు చేస్తున్న సామాజిక సమీకరణాలు..ఢీటుగా కూటమి నుంచి అభ్యర్థుల ఎంపికలో అమలు చేయాల్సిన సోషల్ ఇంజనీరింగ్ పైన చర్చ జరిగినట్లు సమాచారం. అదే సమయంలో మిగిలిన 57 స్థానాల్లోనూ ఏ వర్గానికి ఎన్ని అవకాశం ఉంది..జగన్ సామాజిక లెక్కలను అధిగమించే స్థాయిలో ఉండేలా కూర్పు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక, పార్టీ మేనిఫెస్టో పైన ప్రశాంత్ కిశోర్ సూచినలు చేసినట్లు చెబుతున్నారు.

మేనిఫెస్టోపై చర్చ: జగన్ పూర్తిగా తాను అమలు చేసిన సంక్షేమమే తిరిగి తనను గెలిపిస్తుందనే ధీమాతో ఉన్నారు. దీంతో, టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని..అవి కేవలం టీడీపీ పథకాలుగా మాత్రమే కాకుండా కూటమి ఉమ్మడి హామీలుగా ప్రజలకు వివరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇక..ఎన్నికల ప్రచారంలోనూ చంద్రబాబు - పవన్ కలిసి ఎక్కువ సభల్లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనేది పీకే సూచనగా సమాచారం. ఇక, వచ్చే వారం ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో ఈలోగా అభ్యర్థుల ఎంపిక కసరత్తు పూర్తి చేసి ప్రచారం ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు.

సీఏఏ త్వరలో అమల్లోకి రానుందా ?

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొద్ది రోజుల క్రితం చెప్పారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులను తప్పుదారి పట్టిస్తూ, సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే సీఏఏ అమలవుతోంది. ఇది ఎవరి భారత పౌరసత్వాన్ని లాక్కోవడానికి కాదు అని తెలిపారు.

1000 అమృత్ భారత్ రైళ్ల తయారి..: రైల్వే మంత్రి

కలువుతూ నదీ మట్టానికి 32 మీటర్ల లోతులో, 520 మీటర్ల పొడవున మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంతో కోల్‌కతాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హౌడా మైదాన్ వరకు మెట్రో సేవలు అందుబాటులోకి వస్తాయి. భూఉపరితలానికి 33 మీటర్ల దిగువనున్న హౌడా మెట్రో స్టేషన్.. దేశంలోనే అతిలోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

పల్స్ పోలియో అవగాహన కై ప్రచార రథాలు ప్రారంభించిన అదనపు కమిషనర్

వార్డులో పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డు లోనూ పి.హెచ్.సి సెంటర్ లోనూ, రైతు బజార్ ల్, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో పోలియో చుక్కలు వేస్తారని, ఐదు సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి 2024-25 ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

మధ్యలో జన్మించి ఉండాలి. అలాగే సంబంధిత జిల్లాలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన లేదా ప్రభుత్వ పాఠశాలలో 2021-22, 2022-23 విద్యాసంవత్సరాలు చదివి ఉండాలి.

ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో ఓసీ/బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ.75 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. 6వ తరగతిలో ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు రావాలి. విద్యార్థుల ప్రతిభ, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా మాత్రమే సీట్లను కేటాయిస్తారు. ప్రవేశ పరీక్ష క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలన్నీ పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో మాత్రమే ఉంటాయి. మరిన్ని వివరాలకు అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి/మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 03-03-2024

ఉచితాల ప్రభావం

ఒక ఎకనామిక్స్ ప్రొఫెసర్ తన స్నేహితులతో ఇలా చెప్పారు

నేను పనిచేసే కాలేజీ లో ఇప్పటివరకు ఒక స్టూడెంట్ కూడా ఫెయిల్ అవ్వలేదు, కానీ ఈ మధ్య ఒక క్లాస్ మొత్తాన్ని ఫెయిల్ చెయ్యవలసి వచ్చింది.

ఎలా? అని అడిగారు మిగతా వాళ్లు..?

ఒక క్లాస్ వాళ్ళు ఇలా అడిగారు.. క్లాస్ లో టాప్ ర్యాంకర్ లిస్ట్ ర్యాంకర్ అని వొద్దు, అందరికీ ఒకే ర్యాంక్ కావాలి అని అన్నారు.

దానికి ప్రొఫెసర్ ok అన్నారు. మీ అందరి మార్క్స్ add చేసి, average తీసి రాంక్స్ ఇస్తా అన్నారు.

మొదటి సెమిస్టర్లో average ర్యాంక్ "బి" వచ్చింది, కాబట్టి అందరికీ బి ర్యాంకు ఇచ్చారు. 2nd సెమిస్టర్లో అందరి యావరేజ్ మార్క్స్ 'డి' వచ్చింది, కాబట్టి అందరికీ డి ర్యాంక్ ఇచ్చారు. అలాగే 3rd సెమిస్టర్ లో అందరికీ "ఎఫ్' వచ్చింది. ఫైనల్ exams లో అందరూ ఫెయిల్ అయ్యారు. స్టూడెంట్స్ అందరూ అవాక్కు అయ్యారు.

బాగా చేదివేవాళ్ళు ఎవరి కోసమో మేము ఎందుకు కష్టపడి చదవాలి? అని చదవటం మానేశారు, యావరేజ్ స్టూడెంట్స్ ఎలాగూ తెలివిగల వాళ్ళు చదువుతారు కాబట్టి ఇంకా మేము ఎందుకు చదవటం? అని వాళ్లు పూర్తిగా చదవటం మానేశారు, ఫైనల్ గా క్లాస్ మొత్తం ఫెయిల్ అయిపోయారు.

ఈ ఎక్స్పరిమెంట్ లో నాలుగు పాయింట్స్ నేర్చుకోవొచ్చు.

1. చట్టం ద్వారా పేదవాడిని సంపన్నుడిని చేయలేము,

కానీ అదే చట్టం ద్వారా సంపన్నుడిని పేదవాడిగా చెయ్యొచ్చు.

2. ఒకరు ఉచితంగా ఏమన్నా పొందుతున్నారు అంటే మరొకళ్ళు ఆ ఉచితం ఇవ్వటం కోసం కష్టపడుతున్నారు.

3. గవర్నమెంట్ ఏదన్నా ఉచితంగా ఇస్తుంది అంటే, ఎవరి దగ్గరనుండో ఆ ఉచితానికి కావలసిన కష్టాన్ని తీసుకుంటుంది.

4. ఉన్నది పంచుకుంటూ పోతే సంపద సృష్టి జరగదు, కూర్చుని తింటే కొండలైన కరుగుతాయి.

సగం మంది ప్రజలు మేము కష్టపడటం ఎందుకు, అన్ని మాకు ఉచితంగా వొస్తున్నాయు అనుకుంటే, మిగతా సగం కష్టపడి ఉచితాలుకి కావలసినవి సమకూర్చుతున్నారు. ఈ కష్ట పడేవాళ్ళు ఎందుకు మాకీ కష్టం? ఎవరినో కూర్చోపెట్టి మేపటానికి అని కష్టపడటం మానేస్తే.. అక్కడే దేశవినాశనానికి బీజం పడుతుంది.

ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బెంగాల్లో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న లైంగిక దాడులను వ్యతిరేకిస్తూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ మీదగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. బెంగాల్ లో సందేశ్ ఖలీ సంఘటనలు నిరసిస్తూ అక్కడ పాలక తృణాముల్ కాంగ్రెస్ నాయకులు గుండాల వలే సందేశ్ ఖలీ లోని ఎస్సీ ఎస్టీ మహిళల పై అత్యాచారాలు చేయడం దారుణమని అన్నారు. వారి భూములు కబ్జా చేస్తూ వారిని దారుణ నిర్బంధాలకు గురిచేస్తున్న టీ.యం.సి నాయకుడు షేక్ షాజహాన్ ను, వాళ్ళ అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ అన్యాయం జరిగిన మహిళలకు న్యాయం చేయాలని కోరారు. కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా ను విజయవంతం చేశారు. అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు మాస్టారు, పట్టాభి ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్రి రామకృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ బొడ్డెడ నాగేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు స్వరూప్, కొణతాల అప్పలరాజు, పుడా రమేష్, సీనియర్ నాయకులు శర్మ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ధర్మిశెట్టి నారాయణరావు, జిల్లా కిషోర్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొడ్డెడ శేషగిరిరావు, మండల అధ్యక్షుడు తాతారావు, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, జిల్లా ఐటీ కన్వీనర్ మల్ల కాలేశ్వరం, నాగమణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో ఏ ఓ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పీతల గోవింద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పీతల గోవింద్ ను ఎంపిక చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి మళ్లీ రెండోసారి అవకాశం ఇచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ చిరంజీవి రెడ్డికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అనాథలైన..అభాగ్యులైన నా వాళ్ళే

కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్): కోటపాడు గ్రామానికి చెందిన పండూరి నూకరత్నం,ఈశ్వరమ్మ తల్లితండ్రులను కోల్పోయారు. ఎటువంటి జీవనాధారం లేకుండా బ్రతుకు భారమై జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు ఏ విధమైన అర్హత లేకపోవడంతో మరింత దీనావస్థకు చేరుకున్నారు. కాగా మంత్రి డిప్యూటీ సియం గడప గడపకు పర్యటనలో భాగంగా నూకరత్నం,ఈశ్వరమ్మలు తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి సమస్య పట్ల మంత్రి చాలించి వారిని ఆదుకోవడానికి తనవంతుగా ప్రతినెలా పింఛను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో భాగంగా మార్చి 2 వ తారీఖు న స్వయంగా వారి గ్రామానికి చేరుకుని నగదును అందజేశారు. అనాథలు, అభాగ్యులకు తామెప్పుడూ అండదండగా ఉంటామని, వారందరు తమవాళ్లేనని మంత్రి తెలిపారు. ఇదే విధంగా ప్రతి నెల క్రమం తప్పకుండ ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరేంత వరకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని మంత్రి తెలిపగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

నాయి బ్రాహ్మణుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన అచ్యుతాపురంలోశనివారం నాడు స్థానిక శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మల చేతుల మీదగా నాయి బ్రాహ్మణుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, అనకాపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గణేష్,కార్పొరేషన్ డైరెక్టర్ వెంపటాపు సూరరాజు, జిల్లా కోశాధికారి కేసినగుర్తి శివ, కార్యదర్శులు కోరూరు సింహాచలం రాజాన రాము బయ్యవరపు మణి,నాలుగు మండలాల నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెదేపా-జనసేన మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్ళండి

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట, చోడవరం మండలాల టీడీపి ముఖ్య నాయకులు మరియు క్లస్టర్,యూనిట్, బూత్, కె.ఎస్.ఎస్ (కుటుంబ సాధికార సారథులు) లతో సమావేశమై ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి శంఖారవం బాబు సూపర్ సిక్స్ పథకాలు గ్రామంలో ప్రజలకు వివరించాలని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునే వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని తెదేపా చోడవరం నియోజకవర్గం ఇంచార్జి బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనసభ్యులు కెఎస్ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లునాయుడు కార్యకర్తల సమావేశంలో మాట్లాడటం జరిగింది.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

5న విజన్ వైజాగ్... ఫ్యూచర్ విశాఖపై వాణిజ్యవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజన్ వైజాగ్... ఫ్యూచర్ విశాఖ పేరుతో ఈ నెల 5వ తేదీన వివిధ రంగాల వాణిజ్య, పారిశ్రామిక వేత్తలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమావేశం కానున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు.

స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనపై వివిధ రంగాలకు చెందిన వాణిజ్య, వ్యాపార వేత్తలతో జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జునతో కలిసి శనివారం మంత్రి అమర్నాథ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ మార్చి 5న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇండస్ట్రీస్, ఐటి, సిఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్స్, స్కూల్స్,కాలేజిలు, లాజిస్టిక్స్, హాస్పిటల్స్, టూరిజం తదితర రంగాల వారితో సమావేశం అవుతారని తెలిపారు. ఈ సమావేశం లో విజన్ వైజాగ్... పేరిట భవిష్యత్తులో విశాఖ ఎలా ఉండబోతుందో, రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వివరిస్తూ, వాణిజ్య వేత్తలతో చర్చిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 2వేల మంది వివిధ రంగాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్న నేపథ్యంలోసమన్వయ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కావున ఈ సమావేశానికి హాజరయ్యే వారి వివరాలను అందజేయాలని వాణిజ్య, పారిశ్రామికవేత్తలను కోరారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు,ఇండస్ట్రీస్, ఐటి, సిఐఐ,వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్స్,స్కూల్స్, కాలేజిలు, హాస్పిటల్స్, లాజిస్టిక్స్,టూరిజం తదితర రంగాల వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదుల నమోదు వ్యవస్థలు ఏర్పాటు చేయాలి

విజయనగరం: జిల్లాలో వచ్చే సాధారణ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి ఎన్నికలకు సంబంధించి వివిధ మార్గాల్లో ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి అయా నోడల్ అధికారులను ఆదేశించారు. ఫోను ద్వారా ఫిర్యాదులను అందించేందుకు రెండు ఫోన్ నెంబర్లను ప్రత్యేకంగా ఎన్నికల ఫిర్యాదులకోసం ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు, సి-విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను నమోదుచేసి సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిపై వెనువెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన కంప్లయింట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటుపై శనివారం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదుకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే కంట్రోలరూంలో వుంటూ విధులు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.డి.అనితను ఆదేశించారు. ఈ విభాగాల్లో పనిచేసేందుకు అవసరమైన సిబ్బంది, టి.వి.స్క్రీన్లు, కంప్యూటర్లు సమకూర్చడంపై ప్రతిపాదనలు రూపొందించాలని చెప్పారు. యీ విభాగంలో పనిచేసే సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇవ్వాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి ఆ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపేలా నివేదికలు రూపొందించి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులన్నీ నమోదుచేసే అధికారిగా ముఖ్య ప్రణాళిక అధికారి వ్యవహరిస్తారని చెప్పారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.డి.అనిత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పి.బాలాజీ, హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాస్, ఎన్.ఐ.సి. అధికారి బాలు, డి.పి.ఆర్.ఓ. డి.రమేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకరరావు, డి.టి. సూర్య, సమాచార శాఖ డి.ఇ. ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం నృసింహస్వామిని దర్శించుకున్న దేవాదాయ కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామసత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి స్వాగతం పలికి నాదస్వర వేదమంత్రాలతో అర్థక స్వాములు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ముందుగా కప్ప స్తంభం ఆ లింగనం బెడ మండపము ప్రదక్షిణ అనంతరం స్వామి వారి దర్శనము తదుపరి ఆలయ వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ మూర్తి స్వామి వారి పటం ప్రసాదాలు స్వామివారి దేవాలయంలో జరిగే కార్యక్రమాల యొక్క బ్రోచర్సు అందించారు తదుపరి ఆలయంలో జరుగు 26 /3 /2024 నుంచి 1 /4 /2024 వరకు జరుగు సుదర్శన నారసింహ మహాయజ్ఞము చేయు ప్రదేశాలను పరిశీలించారు అనంతరము దేవదాయ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి తో కలసియజ్ఞం ప్రచార కేంద్రాన్ని పరిశీలించి తదుపరి ప్రసాద్ స్కీమ్ విషయమై ఈ ఓ శ్రీనివాస్ మూర్తితో టూరిజం సీఈవో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరాజు రాంబాబు లతో కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ సమావేశమై కార్య చరణ కొరకు చర్చించారు.

వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు గారికి
భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" ప్రకటించిన శుభసందర్భంగా ఆయన గురించి

నాలుగు మంచి మాటలు

కార్యక్రమం నిర్వహించబడును
సమయం : తేదీ 03-03-2024 ఆదివారం ఉదయం 11గం॥ లకు
వేదిక : దర్శిని హాల్, హోటల్ దసపల్లా, సూర్యాబాగ్, విశాఖపట్నం

ముఖ్య అతిథులు

శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు, పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ కాణతాల రామకృష్ణ, మాజీ మంత్రివర్యులు
శ్రీ జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది (సుప్రీంకోర్ట్)
శ్రీ గిడుగు రుద్రరాజు, మాజీ శాసనమండలి సభ్యులు
ఆచార్య జి.ఎస్.ఎస్. రాజు, కులపతి, సెంచూరియన్ విశ్వవిద్యాలయం
శ్రీ ఎన్.వి. సుభాష్, పి.వి. నరసింహారావు గారి మనుమడు
శ్రీ సీతంరాజు సుధాకర్, మాజీ చైర్మన్, ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్
శ్రీ కె.వి. రామమూర్తి, ప్రముఖ సీనియర్ న్యాయవాది
ఆచార్య ఎ. ప్రసన్న కుమార్, విశ్రాంత రెక్టార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం
శ్రీ టి.ఎస్.ఆర్. ప్రసాద్, విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
ఆచార్య డా॥ వి. వాణి, డిప్యూటి సూపరింటెండ్, కె.జి.హెచ్
శ్రీ ద్రోణంరాజు శ్రీవాణీవ, ప్రముఖ రాజకీయ నాయకులు

అందరూ ఆహ్వానితులే

పి.వి. నారాయణ
కన్వీనర్
8885079999

కార్యక్రమం అనంతరం విందు

బరువు తగ్గించడంలో దిట్టైన పండు

బరువు తగ్గించే మహిళలకు సరైన పండు కోసం వెతుకుతున్నారా? బొప్పాయి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బొప్పాయి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ వివరంగా చూడండి.

బొప్పాయి తీపి, పండులోపల మెత్తటి గుజ్జు మరియు మధ్యలో నలుపు గింజలతో కూడిన ఉష్ణమండల పండు. బొప్పాయి పండులో పపైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. పపైన్ తో పాటు ఫైబర్, ఫోలేట్ మరియు విటమిన్ ఎ, విటమిన్ సిలు పుష్కలంగా ఉన్నాయి.

బొప్పాయి పోషకాహారం కారణంగా ఆరోగ్య కరమైన పండుగా పరిగణించబడుతుంది. బొప్పాయి పండులోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే విటమిన్ సి చర్మాన్ని కాంతివంతం చేయడానికి సహాయపడుతుంది.

బరువు తగ్గడంలో దిట్టైన పండు. బొప్పాయి బరువు తగ్గించే ఆహారంలో ప్రయోజనాన్ని జోడించవచ్చు. ఇది తక్కువ కేలరీలు, ఫైబర్ అధికంగా ఉంటుంది మరియు మంచి మొత్తంలో నీటిని అందిస్తుంది.

బొప్పాయి బరువు తగ్గడంలో ఎలా సహాయపడుతుంది

కేలరీలు తక్కువగా ఉంటాయి

బొప్పాయి తక్కువ కేలరీల పండు. ఒక కప్పు బొప్పాయిలో దాదాపు 55-60 కేలరీలు ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి అనువైన ఎంపిక.

ఫైబర్ అధికంగా ఉంటుంది

బొప్పాయిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది, అతిగా తినాలనే కోరికను తగ్గిస్తుంది మరియు సంతృప్తి భావనలను ప్రోత్సహిస్తుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది

బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేస్తుంది మరియు జీర్ణక్రియలో సహాయపడుతుంది. సమర్థవంతమైన జీర్ణక్రియ మంటను నివారిస్తుంది మరియు ఆరోగ్యకరమైన గట్‌ను ప్రోత్సహిస్తుంది, బరువు నిర్వహణలో సహాయపడుతుంది.

సహజ మూత్రవిసర్జన లక్షణాలు

బొప్పాయి సహజ మూత్రవిసర్జనగా పని చేస్తుంది, అధిక నీటి బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది వాపును తగ్గిస్తుంది మరియు మొత్తం బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

తక్కువ గ్లైసెమిక్ సూచిక

అన్ని రకాల పండ్లలో కంటే బొప్పాయి పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి రక్తంలో ఇన్సులిన్ లెవల్స్ ను త్వరగా పెంచదు. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు అనారోగ్యకరమైన, అధిక కేలరీల ఆహారాల కోసం కోరికలను నివారిస్తుంది.

విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది

బొప్పాయిలో అవసరమైన విటమిన్లు (విటమిన్ సి, ఎ మరియు ఇ వంటివి) మరియు ఖనిజాలు (పొటాషియం మరియు మెగ్నీషియం వంటివి) ఉన్నాయి. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యానికి మద్దతునిస్తాయి మరియు శక్తి స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి, శారీరక శ్రమలో పాల్గొనడం మరియు కేలరీలను బర్న్ చేయడం సులభం చేస్తుంది.

జీవక్రియను పెంచుతుంది

బొప్పాయిలోని పోషకాలు, ముఖ్యంగా బి విటమిన్లు, ఆరోగ్యకరమైన జీవక్రియకు తోడ్పడతాయి. ఎక్కువ కేలరీలను బర్న్ చేయడం ద్వారా, వేగవంతమైన జీవక్రియ బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

హృదయనాళ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

బొప్పాయి పండులో ఉండే ఫైబర్ కంటెంట్ తో పాటు యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల సమస్యలను నివారిస్తుంది. అలాగే బరువు తగ్గించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళల్లో బరువు తగ్గడానికి పపైన్ బాగా పనిస్తుంది.

నిర్విషీకరణకు మద్దతు ఇస్తుంది

బొప్పాయిలో ఎంజైమ్‌లు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా నిర్విషీకరణను ప్రోత్సహిస్తాయి. బొప్పాయిలోని ఎంజైమ్‌లు శరీరంలోని అన్ని జీవక్రియల పనితీరును మెరుగుపరిచి శరీరాన్ని నిర్విషీకరణ చేసి బరువు తగ్గడంలో గొప్పగా సహాయపడుతుంది.

హైడ్రేషన్ అందిస్తుంది

బొప్పాయిలో నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల హైడ్రేటింగ్ పండు. హైడ్రేటెడ్‌గా ఉండటం మొత్తం ఆరోగ్యానికి అవసరం మరియు జీవక్రియను పెంచడం మరియు శారీరక శ్రమను ప్రోత్సహించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

ఏ రంగు ద్రాక్షతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు?

శరీరం ఆరోగ్యంగా ఉండటానికి అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు అవసరం. ఆకుపచ్చ కూరగాయలు, పండ్ల నుండి ఈ యాంటీఆక్సిడెంట్లు మనకు లభిస్తాయి. చాలా మంది తమ అభిరుచిని బట్టి పండ్లను ఎంచుకుంటారు. అదే సమయంలో ముదురు రంగు పండ్లు, కూరగాయలు మనకు ఎక్కువ మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాంటి పండ్లలో నల్ల ద్రాక్ష ఒకటి. వాటి ప్రయోజనాలను తెలుసుకోండి.

మార్కెట్లో ఆకుపచ్చ, నలుపు, ఎరుపు మూడు రంగుల ద్రాక్షలు కనిపిస్తాయి. నల్ల ద్రాక్షలో కనిపించే ఆంథోసైనిన్ల కారణంగా వాటి రంగు చాలా ముదురు రంగులో ఉంటుంది. ఇది బ్లూబెర్రీస్, వంకాయ, పర్పుల్ క్యాబేజీలో కనిపించే యాంటీఆక్సిడెంట్.

ఆకుపచ్చ ద్రాక్ష కంటే నలుపు మరియు ఎరుపు ద్రాక్షలో ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతారు అవి మీ కణాలను దెబ్బతినకుండా రక్షిస్తాయి. క్యాన్సర్, డయాబెటిస్, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి వ్యాధుల నుంచి కాపాడుతాయి.

నల్ల ద్రాక్ష గుండె ఆరోగ్యానికి మంచిది అలాగే ఏదైనా వ్యాధి నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

రెస్వెరాటాల్ మరియు క్వెర్సెటిన్ నల్ల ద్రాక్షలో కనిపిస్తాయి. ఈ రెండు సమ్మేళనాలు కొలెస్ట్రాల్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి.

నల్ల ద్రాక్షలో పొటాషియం మరియు ఫైబర్స్ కూడా అధికంగా ఉంటాయి, ఇవి రక్తపోటుకు మేలు చేస్తాయి.

రెస్వెరాటాల్ మరియు స్టెరోస్టిల్బీన్ నల్ల ద్రాక్షలో కనిపిస్తాయి. జంతు అధ్యయనాలు ఈ రెండూ బరువును తగ్గిస్తాయని కనుగొన్నాయి.

వెల్లుల్లి చర్మానికే కాదు..జుట్టుకు కూడా ఓ దివ్య ఔషధం

దాదాపు ప్రతి భారతీయ వంటగదిలో ఉండే వెల్లుల్లి, దీని ప్రయోజనాలు ఏ ఔషధం కంటే తక్కువ కాదు. కొంతమంది వెల్లుల్లిని దాని ఘాటైన వాసన కారణంగా ఉపయోగించరు, అయితే వెల్లుల్లి చాలా గుణాలతో నిండి ఉంటుంది. ఆయుర్వేదంలో కూడా వెల్లుల్లి యొక్క వేలాది ఉపయోగాలు వివరించబడ్డాయి.

అనేక యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలతో కూడిన వెల్లుల్లి మధుమేహం, గుండె జబ్బులు, కడుపు ఇన్ఫెక్షన్లు మరియు సీజనల్ వ్యాధుల నుండి మనలను రక్షించడమే కాకుండా మన చర్మం మరియు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రతి ఒక్కరూ తమ చర్మం మెరుస్తూ ఉండాలని, జుట్టు ఒత్తుగా, దృఢంగా ఉండాలని కోరుకుంటారు.

కాని నేడు, కాలుష్యం మరియు చెడు జీవనశైలి కారణంగా, కఠినమైన చర్మం మరియు జుట్టు సాధారణంగా మారింది. ఒక వ్యక్తి వెల్లుల్లిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే, అతను తన కోరికలను తీర్చగలడు మరియు అనేక చర్మ మరియు జుట్టు సంబంధిత సమస్యల నుండి బయటపడవచ్చు.

వెల్లుల్లిలో చాలా గుణాలున్నాయి

ఏ కారణం లేకుండా వెల్లుల్లిని ఆయుర్వేదంలో ఔషధం అని పిలవరు. ఇది చాలా పోషకాలు మరియు విటమిన్లను కలిగి ఉంటుంది, ఇది స్వతహాగా గుణాల పవర్‌హౌస్. వెల్లుల్లిలో స్టేపనాయిడ్స్, సల్ఫర్, అల్లిసిన్ మరియు అల్లిన్ వంటి పెద్ద మొత్తంలో పోషకాలు ఉంటాయి. ఇది కాకుండా, వెల్లుల్లిలో ఇనుము, కాల్షియం, విటమిన్ సి, ప్రోటీన్ మరియు డైటరీ ఫైబర్ కూడా ఉన్నాయి. ఒక వెల్లుల్లి రెబ్బలో 23 శాతం మాంగనీస్, 17 శాతం విటమిన్ బి6, 15 శాతం విటమిన్ సి, 6 శాతం సెలీనియం మరియు 0.6 గ్రాముల ఫైబర్ ఉంటాయి.

చర్మానికి వెల్లుల్లి వల్ల కలిగే ప్రయోజనాలు

చర్మంలో దురదలు, మంటలు, ఎర్రగా దద్దుర్లు వంటివి ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొనే సమస్యలు. వీటికి మందులు వాడకూడదనుకుంటే వెల్లుల్లిని వాడుకోవచ్చు. చర్మంలో ఎక్కడైతే ఇలాంటి సమస్య ఎదురవుతుందో అక్కడ వెల్లుల్లి రెబ్బను పేస్ట్ లా చేసి అప్లై చేయండి. ఇది కాకుండా, వెల్లుల్లి పేస్ట్‌ను పాలు లేదా క్రీమ్‌లో కలిపి అప్లై చేయడం వల్ల అన్ని రకాల చర్మ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

మొటిమలు తొలగిపోతాయి

మీరు మొటిమల నుండి తక్షణ ఉపశమనం పొందాలనుకుంటే, బహుశా వెల్లుల్లిని మించినది మరొకటి ఉండదు. దీని కోసం, వైట్ వెనిగర్ లో వెల్లుల్లి పేస్ట్ వేసి బాగా కలపాలి. ఇప్పుడు దీన్ని మొటిమల మీద అప్లై చేసి 10 నిమిషాల తర్వాత కడిగేయాలి. దీని నుండి మీరు ఎంతో ప్రయోజనం పొందుతారు. ఇది కాకుండా, 1 పచ్చి వెల్లుల్లి రెబ్బను నమిలి, 1 గ్లాసు చల్లని నీరు త్రాగాలి. ఇది మీకు చాలా త్వరగా ఉపశమనం కూడా ఇస్తుంది.

వ్యతిరేక వృద్ధాప్యం

యాంటీ ఏజింగ్ , ముడతలు రాకుండా ఉండేందుకు ఖరీదైన మందులు వేసుకుని అలసిపోతే ఒకసారి వెల్లుల్లిని ప్రయత్నించండి. వెల్లుల్లిలో పెద్ద మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇది ముడతలతో పోరాడడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో 1 పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కూడా యాంటీ ఏజింగ్ నివారించవచ్చు. ఇది కాకుండా, వెల్లుల్లి, ఏదైనా పండు రసం మరియు రోజ్ వాటర్ మిక్స్ చేసి దాని పేస్ట్‌ను అప్లై చేయడం వల్ల కూడా ముడతలు తొలగిపోతాయి.

నల్లమచ్చలు

అమ్మాయిలకే కాదు అబ్బాయిలకు కూడా బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ సమస్య ఉంటుంది. కానీ మేకప్ వేసుకున్నప్పుడు ముక్కు ఉబ్బినట్లు కనిపించడం వల్ల అమ్మాయిల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. మీరు వారానికి రెండుసార్లు మీ స్క్రబ్‌లో వెల్లుల్లి లేదా దాని రసాన్ని కలిపి ఉపయోగిస్తే, మీ సమస్య పరిష్కరించబడుతుంది. అంతే కాకుండా ఆరెంజ్ పీల్ పౌడర్‌లో వెల్లుల్లి పేస్ట్‌ని కలిపి రాస్తే బ్లాక్ హెడ్స్ మరియు వైట్ హెడ్స్ కూడా తొలగిపోతాయి.

జుట్టు కోసం వెల్లుల్లి యొక్క ప్రయోజనాలు

అకాల జుట్టు తెల్లబడటం అనేది నేటి కాలంలోని అతిపెద్ద సమస్య. దీనిని నివారించడానికి, ఆలివ్ నూనెతో కలిపిన వెల్లుల్లి పేస్ట్‌ను వేడి చేయండి మరియు పొగ వచ్చే వరకు గ్యాస్‌ను ఆపివేయవద్దు. ఇప్పుడు ఈ పేస్ట్‌ని చల్లార్చి మీ జుట్టు మూలాలపై అప్లై చేయండి. తెల్లజుట్టు సమస్య దూరమవుతుంది.

జుట్టు రాలడం

కొందరికి జుట్టు చాలా బలహీనంగా ఉంటుంది, మీరు దానిని తాకిన వెంటనే రాలిపోతుంది. దీనికి వెల్లుల్లి చాలా వేగంగా పనిచేస్తుంది. ఒక గిన్నెలో వెల్లుల్లి రసాన్ని పోసి కొన్ని చుక్కల నీరు వేసి పలుచని పేస్ట్‌లా చేయాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ను జుట్టు మూలాలపై సున్నితంగా అప్లై చేయండి. తర్వాత 1 నుంచి 2 గంటల తర్వాత చల్లటి నీటితో జుట్టును కడగాలి. మీరు మీ జుట్టు వాసన చూస్తే, మీ జుట్టుకు కొబ్బరి నూనె రాయండి.

చుండ్రు మరియు స్విట్ చివరలను

చుండ్రు మరియు స్విట్ చివర్ల సమస్యను కూడా నిర్మూలించేయేమ్. కొందరిలో చుండ్రు సమస్య చాలా తీవ్రంగా ఉంటుంది, దురదతో తల నుండి రక్తం కూడా వస్తుంది. దీన్ని నివారించడానికి, స్వచ్ఛమైన ఆవాల నూనెలో వెల్లుల్లి పేస్ట్ వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమంతో మీ జుట్టును రాత్రిపూట మసాజ్ చేయండి మరియు మరుసటి రోజు మీ జుట్టును కడగాలి. నన్ను నమ్మండి, చుండ్రు సమస్య పోతుంది.

బట్టతల తొలగిపోతాయి

మీకు బట్టతల సమస్య ఉంటే, వెల్లుల్లి మీకు ఒక వరం అని నిరూపించవచ్చు. ఈరోజుల్లో ఒత్తిడి, చెడు ఆహారం కారణంగా బట్టతల సమస్య పెరుగుతోంది. బట్టతలని తొలగించడానికి, 4 టీస్పూన్ల వెల్లుల్లి రసాన్ని 4 టీస్పూన్ల నీటిలో కలిపి పేస్ట్‌ను సిద్ధం చేయండి. ఈ పేస్ట్‌ను బట్టతల ఉన్న ప్రదేశంలో రోజుకు రెండు మూడు సార్లు అప్లై చేయండి. ఇలా 3 నుండి 4 నెలల పాటు చేస్తే మీ బట్టతల చాలా వరకు పోతుంది.

ఈ 5 కారణాల వల్లే కిడ్నీ సమస్యలు



ప్రజెంట్ ఇండియాలో కిడ్నీ సమస్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. షుగర్, బీపీ, అధికబరువు, ఒత్తిడి కారణంగా ఈ సమస్యలొస్తున్నాయి. మనం తెలియకుండా చేసే కొన్ని తప్పులు కూడా కిడ్నీ సమస్యలకి కారణమవుతున్నాయి.

ఉప్పు.. సాధారణంగా కిడ్నీ సమస్యలకి ఎక్కువగా పంచదార, ఉప్పు తీసుకోవడం కారణమే. వీటితో పాటు సరిలేని లైఫ్‌స్టైల్, ఒత్తిడి, ధూమపానం, దీనికి కారణాలు. వీటినే 5 S లు అంటారు.. అంటే సాల్ట్, షుగర్, సెడెంటరీ లైఫ్‌స్టైల్, స్ట్రెస్, స్మోకింగ్ ఈ 5 కారణాల వల్లే కిడ్నీ సమస్యలొస్తున్నాయి. వీటన్నింటిని తగ్గించుకోవాలి. ముఖ్యంగా ఉప్పు వాడకాన్ని తగ్గించుకోవాలి.

డయాబెటిస్.. షుగర్ ఉన్నప్పుడు మిగతా సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ, చాలా మంది దానిని పెద్దగా పట్టించుకోరు. ఇంటి చిట్కాలు ఫాలో అవుతారు. కానీ, షుగర్ పెరగడం కూడా కిడ్నీ సమస్యలకి కారణమవుతుంది. సరిలేని లైఫ్‌స్టైల్ అనేది అధికబరువు, కిడ్నీసమస్యలకి కారణమవుతుంది. దీనిని దూరం చేసుకోవాలి రోజూ మంచి ఫుడ్ తీసుకోవడంతో పాటు అరగంటైనా వాకింగ్ చేయాలి.

స్ట్రెస్.. ప్రజెంట్ చాలా సమస్యలకి ఒత్తిడే ప్రధాన కారణం. దీని కారణంగా అనేక ఆరోగ్య సమస్యలొస్తాయి. ఒత్తిడి, నిద్రలేకపోవడం కిడ్నీ సమస్యలకి కారణమవుతుంది. దీంతో పాటు ధూమపానం కూడా అంతే.. దీని వల్ల చాలా సమస్యలు వస్తాయి. కాబట్టి, ఈ రెండింటిని కంట్రోల్ చేసుకోవాలి.

పెయిన్ కిల్లర్స్.. అదే విధంగా, మనకి ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెళ్ళి డాక్టర్ సలహా లేకుండానే మెడికల్ షాపులో పెయిన్ కిల్లర్స్ వేసుకోవడం అలవాటుగా మారింది. ఇవి కూడా కిడ్నీ సమస్యలకి ముఖ్య కారణం. కాబట్టి, కచ్చితంగా డాక్టర్ సలహా తీసుకుని వారి సూచనల ప్రకారమే ట్యాబ్లెట్స్ వాడాలి. ఎక్స్‌పైరీ అయిన ట్యాబ్లెట్స్ వాడకపోవడమే మంచిది.

మీరు తింటున్నది నకిలీ కోడిగుడ్డా ?



ఇపుడు మార్కెట్లలో చాలాచోట్ల నకిలీ కోడిగుడ్లు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ఈ నకిలీ కోడిగుడ్లను కాల్షియం కార్బోనేట్, పారాఫిన్ వ్యాక్స్, జిప్సం పొడర్‌తో నకిలీ గుడ్డు పెంకులు తయారుచేస్తారు. గుడ్డులోని పచ్చసొన, గుడ్డులోని తెల్లసొనను సోడియం ఆల్జినేట్, అల్యూమ్, జెలటిన్, తినదగిన కాల్షియం క్లోరైడ్, బెంజోయిక్ యాసిడ్, నీరు, ఫుడ్ కలరింగ్‌తో తయారు చేస్తున్నారు. నకిలీ గుడ్డును గుర్తించడమెలాగో తెలుసుకుందాము.

నకిలీ కోడిగుడ్డ పైపెంకు నిజమైన వాటి కంటే మెరుస్తూ ఉంటుంది.

నకిలీ గుడ్లు నిజమైన గుడ్లు కంటే గట్టిగా ఉంటాయి.

కోడిగుడ్డును పేక్ చేస్తే షెల్ లోపల నీరులా కదలాడుతున్నట్లుంటే అది నకిలీది.

గుడ్డును పగలగొట్టిన వెంటనే గుడ్డులోని పచ్చసొన, తెల్లసొన కలిసిపోతే అది నకిలీ కోడిగుడ్డు. నిజమైన గుడ్డు నీచు వాసనను కలిగి ఉంటాయి, అయితే నకిలీ గుడ్డు వాసన లేనిదిగా వుంటాయి. పాన్‌లో పగులగొట్టి వేసిన కోడిగుడ్డు పచ్చసొన మీరు తాకకుండా వ్యాపిస్తే అది నకిలీ గుడ్డు. కోడిగుడ్డు నకిలీదైతే దాని పెంకుకి మంట పెడితే అది కాలుతూ ప్లాస్టిక్ వాసన వస్తుంది, నిజమైనది త్వరగా కాలదు. నకిలీ కోడిగుడ్డ వల్ల మెదడు, నరాల నష్టం, కాలేయ వ్యాధులు, రక్త ఉత్పత్తిని ప్రభావితం చేయడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి.

బ్లాక్ వీట్ బ్రెడ్‌తో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

మీరు ప్రతిరోజూ గోల్డెన్ గోధుమ రోటీని తింటూ ఉండవచ్చు, కానీ మీరు ఎప్పుడైనా బ్లాక్ వీట్ రోటీని తిన్నారా? దాని ప్రయోజనాలు తెలుసుకుందాము.

విటమిన్ బి కాంప్లెక్స్ అలాగే ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు బ్లాక్ గోధుమలలో కనిపిస్తాయి.

ఇందులో ఇనుము, జింక్, రాగి, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి.

బ్లాక్ వీట్ బ్రెడ్ తీసుకోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది.

అధిక రక్తపోటును నివారించడంలో నల్ల గోధుమల వినియోగం సహాయపడుతుంది.

దీన్ని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

రక్తహీనత రోగులకు నల్ల గోధుమ వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది.

నల్ల గోధుమ వినియోగం ముఖ్యంగా గుండె రోగులకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అద్భుతంగా మారుస్తా

ఆడారి కిషోర్ కుమార్ ప్రకటన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లో అనకాపల్లి లోక్ సభ స్థానానికి టికెట్ తనకు కేటాయిస్తే అద్భుతమైన అభివృద్ధి చేయిస్తానని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ఆడారి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం అనకాపల్లి లో ఉన్న వైపంచిని సమావేశం హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తన అంతరంగాన్ని వెల్లడించారు. అనకాపల్లి పట్టణంలో నే తాను పుట్టి, ప్రాథమిక విద్య నుంచి కళాశాల వరకూ చదువుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఉన్నత విద్య కోసం దేశంలోనే అత్యున్నత విద్యా సంస్థ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పీజీ పూరి చేసి, అనంతరం లా లో ఎంఫిల్ చేశామన్నారు. ప్రస్తుతం న్యాయ విద్యలో పి హెచ్ డి చేస్తున్నానని తెలిపారు. స్కూల్ నుంచి పీజీ వరకూ ఆయా విద్యా సంస్థల స్టూడెంట్స్ యూనియన్ లకు అధ్యక్షునిగా పనిచేశానని తెలిపారు. నేటి నుంచి విద్యార్థుల సమస్యలు, ప్రజా సమస్యల లక్ష్య సాధన కోసం ఉద్యమాలు చేసి విజయం సాధించానని తెలిపారు. ప్రజా స్వామ్య రక్షణ కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకూ విస్తృతంగా ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే యువతకోసం పెర్సనాలిటీ డెవలప్మంట్ లో శిక్షణ, మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 10 వేల మందికి ఉపాధి కల్పించే మహా యజ్ఞం చేపడుతున్నామని తెలిపారు. వైద్య పరంగా ఎవరికైనా ఇబ్బందులు తలెత్తిన సందర్భాల్లో తగు సహకారం అందించేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం ఆర్థికంగా మెరుగు పడుతుందని తెలిపారు.

ఒక సాధారణ యువనేతగా ఇన్ని పనులు చేయగలిగినప్పుడు, ఒక ఎంపి గా చట్ట సభకు ఎన్నికైతే మరిన్ని మెగా ప్రాజెక్ట్ లు విజయ వంతంగా నిర్వహించాలని తెలిపారు.

అనకాపల్లి లోక్ సభ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రత్యేక బ్లు ప్రింట్ ఉందని తెలిపారు. స్థానికంగా. ఉన్న సమస్యల పై పూర్తి అవగాహన, ప్రజా బలం, సామాజిక వర్గం మద్దతు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. తెలుగు దేశం పార్టీ కోసం అన్ని వేళలా నిబద్ధత కల్గిన కార్యకర్త గా పనిచేశానని కిషోర్ కుమార్ తెలిపారు. గత నాలుగు స్నర ఏళ్లుగా పార్టీ ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల్లో సైతం గల్లి నుంచి ఢిల్లీ వరకూ విస్తృతంగా ఉద్యమాలు చేశానన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో హైదరాబాద్ లో రోడ్ల రాస్తారోకో, దిష్టి బొమ్మ దగ్ధం,విమానంలోను, విశాఖ విమానాశ్రయం లోనూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేసి దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించానని తెలిపారు. ఢిల్లీ వేదికగా పార్లమెంట్ మీడియా పాయింట్ , జంతర్ మంతర్, విజయ్ ఘాట్, ఇండియా గేట్, ఆంధ్ర భవన్, తదితర ప్రాంతాల్లో శిర్షాసనం, క్యాండిల్ ర్యాలి లు నిర్వహించమన్నారు.తన అర్హతలు, గత ఉద్యమ చరిత్ర పూర్తిగా పరిశీలించి, తన అభ్యర్థిత్వాన్ని అనకాపల్లి లోక్ సభ టికెట్ తనకు కేటాయించాలని సదస్సు వేదికగా మరొక్కసారి తెలుగు దేశం అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు విన్నపం అందించారు. పార్లమంట్ నియోజకవర్గంలో సమస్యలు తెలుసుకునేందుకు ఒక స్కాన్ తో రూపొందించిన పోస్టర్లను పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లినియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఆ స్కాన్ ద్వారా ఇప్పటికే యువకులు నిరుద్యోగం సమస్య గురించి ఉద్యోగ కల్పన గురించి విజ్ఞప్తులు చేశారన్నారు.ఇది భారతదేశంలోనే వినూత్న ప్రయోగమని ఆయన అన్నారు. యువత ఆకాంక్షలు నెరవేర్చేందుకు త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు .

ఈ సమావేశం లో శొంట్యాన అప్పల రాజు, ఎల్లంపల్లి నాగేశ్వర రావు, దాడి అప్పల నాయుడు, అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరోజినీ నాయుడు వర్ధంతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలం సోమవరం గ్రామం లో స్వాతంత్ర సమరయోధురాలు కవియిత్రి , మహిళా చైతన్యానికి. స్వాతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచిన సరోజినీ నాయుడు వర్ధంతి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోమవారం గ్రామ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి. రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్చెర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు.తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉల్లంగల రమేష్. చింతలపాలెం మాజీ సర్పంచ్ కర్రి దురుగునాయుడు. కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు. చింతలపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోన రమణ. సోమవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోన మాణిక్యం. తాడేలు నూరిబాబు. నానాజి. బాలకృష్ణ.మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డులలో మౌళిక వసతుల కల్పనే ప్రధమ ధ్యేయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిధిలో వార్డుల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనే ప్రధమ ధ్యేయమేనని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 6వ జోన్ గాజువాకలోని 73 76, 79, 85వార్డుల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ బంటు సన్యాసి నాయుడు, అయా కార్పొరేటర్లు తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో జివిఎంసి పరిధిలో ప్రతి వార్డులో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా గాజువాక ప్రాంత అభివృద్ధికి క్రికారం చుట్టామని అందులో భాగంగా సుమారు రూ.3.56 కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 73 వార్డు పరిధిలోని సైదిమాంబ కాలనీలో సుమారు రూ . 19.95 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, కొండవాలు ప్రాంతంలోని మెట్లు మార్గ నిర్మాణానికి, 76వ వార్డులో సుమారు రూ.225.08 లక్షల వ్యయంతో నడిపూరు డ్రైవర్ కాలనీ, భర్త నగర్, రామచంద్ర నగర్, గాంధీనగర్, హనుమ కాలనీ తదితర ప్రాంతాలలో ఎఐఎస్ బాక్స్ కల్వర్టు వ్యయంతో సిసి కమ్యూనిటీ హాల్ ఎస్ డబ్ల్యూ కాలువలు, ప్రధాన కాలువ, సిసి డ్రైన్ , సీసీ కాలువలు, బిటి రోడ్ల నిర్మాణానికి, 79 వ వార్డులో సుమారు రూ .55.04 లక్షల వ్యయంతో గౌరీ నగర్ ప్రాంతంలో బస్ బే నిర్మాణానికి, అగనంపూడి, ప్రశాంత్ నగర్ దగ్గర ప్రాంతాలలో సుమారు రూ.35.90 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి, 85 వార్డులో శ్రీ సాయి నగర్ పరిధిలో సుమారు రూ .19.98 లక్షల వ్యయంతో సిసి కాలువలు, కల్వర్టులు, రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక అభివృద్ధికి ఇక్కడ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వ సారధ్యంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గాజువాక అభివృద్ధి కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పాటు కార్పొరేటర్లు భూపతి రాజు సుజాత, గంధం శ్రీను, గాజువాక వై.ఎస్.ఆర్.సి.పి సమన్వయకర్త ఉరుకుటి చందు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, డి రమణ తిప్పల దేవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి పేటలో శ్రీ సంపత్ వినాయక స్వామి వారి వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని లక్ష్మీదేవి పేట పాత్రుడుకాలనీలో భక్తులు కోరిన కొర్కెలు తీర్చే కల్పతరువుగా విరాజిల్లుతున్న శ్రీ సంపత్ వినాయక స్వామి వారి ఆలయం 16వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ శనివారం ఆలయంలోని శ్రీ సంపత్ వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రత్నాకర్ని సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేశారు. రత్నాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధి బుద్ధి వినాయక స్వామి వారి వార్షిక కల్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేక దీపారాధన, పంచగ్రహ ప్రాసన లఘు వ్యాస పూర్వక పంచామృత అభిషేకాలు జరిగాయి. ఉదయం నుంచి శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్న సమాధాన కార్యక్రమం జరిగింది. కాలనీలోని మహిళలంతా స్వామివారికి కుంకుమ పూజలు జరిపారు. సాయంత్రం భక్తులంతా కోలాటాలతో స్వామివారిని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ భక్తులంతా సంపత్ వినాయకుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీలా బాబు, కొమ్మనాపల్లి వాసు, కె. నూరిబాబు, సిహెచ్. సత్యనారాయణ, నాగార్జున, సిద్ధార్థ, రేబాక ఇంద్రకుమార్, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలలో విధులులోకి మాజీ సైనికులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల విధులలో భాగస్వాముములయ్యేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 19 మంది మాజీ సైనికులను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందించారు. మీ స్ఫూర్తితో మరింత మంది మాజీ సైనికులు మరియు ఇతర కేంద్ర పోలీస్ దళాల్లో పనిచేసి రిటైర్ అయిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల విధులలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల విధులు నిర్వర్తించే మాజీ సైనికులకు మరియు కేంద్ర పోలీస్ దళాల్లో పనిచేసిన వారి రవాణాకు, భోజనం సమకూర్చడంతో పాటు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇలా స్వచ్ఛందంగా సేవలందించాలనుకున్న మాజీ సైనికులు, కేంద్ర పోలీస్ బలగాల్లో పని చేసిన వారు 8500361036, 94407 96086 నంబర్లకు ఫోన్ చేసి అనకాపల్లి జిల్లా పోలీసులను సంప్రదించగలరని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ అప్పారావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ కి అగనంపూడి ఏరియా సమస్యలపై వినతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి మేయర్ శ్రీమతి గొల గాని హరివెంకటకుమారి అగనంపూడి ప్రాంతంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు వచ్చే సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 79 వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బలిరెడ్డి సత్యనారాయణ ఫార్మాసిటీ కలుషిత నీరు కొప్పాక నివాస ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు ఏలేరు కెనాల్ లో కలవటం వల్ల ఆ నీరు కలిసితమై ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి అగనంపూడి జాతీయ రహదారి వరకు విద్యుత్ దీపాలు వేయాలని నగర ప్రజలకి ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తున్న అగనంపూడి టోల్ ప్లాజా తొలగించాలని తలారి వాని పాలెం రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ రోడ్డు విస్తరణ చేయాలని ఎండాకాలం మంచి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక సమస్యలపై వినతి పత్రము అందజేయడం జరిగినది. గొలగాని హరి వెంకట కుమారి స్పందిస్తూ అందజేసిన సమస్యలను స్థాండింగ్ కమిటీలో పెట్టి తగు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.

స్థాండింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి భూపతిరాజు సుజాత స్థానిక నాయకులు బొబ్బిలి సూర్య గల్ల రాజు ,సింగిడి సింహాచలం, గల్లా గణపతి మహిళా మండలి నాయకురాలు లక్ష్మీనిసన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకం : కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందుస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు అన్నారు .పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు 14,24,25 వార్డుకు సంబంధించి జీవీఎంసీ జోన్ - 3 ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వాలంటీరీలకు సేవా మిత్ర,సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు వాలంటీరీలకు సేవా పురస్కారాలను వారిచేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కె.కె రాజు గత కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో వాలంటరీలు సచివాలయ సిబ్బంది సేవలు అభినందనీయంఅన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఒక్క రూపాయి సైతం అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్న ఘనత వాలంటరీలకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 14,24,25 కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మావెల్లి, సారిపల్లి గోవింద్,కర్రి మురళి కృష్ణ రెడ్డి, APD దుర్గ ప్రసాద్,కె.సత్యనారాయణ, మరియు సీనియర్ నాయకులు COలు, RPలు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష్యం

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు డబ్బుతో ముడిపడిన సమస్య ఏదైనా పెద్దదే..! ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి ఆఖరి ఆశాదీపం ఏదైనా ఉందంటే...అది ముఖ్యమంత్రి సహాయ నిధేనని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు.మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్రి అప్పలనాయుడు సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయాడు.ఎన్ని ప్రయత్నాలు చేసిన ఎటువంటి ఆర్థిక ప్రయోజనం చేకూరలేదు. మంత్రి బూడి ముత్యాలనాయుడు గడప గడపగడపకు కార్యక్రమంలో బాధితుడిని చూసి తానే సమస్యను తెలుసుకుని వెంటనే స్పందించి అతని వైకల్యం పట్ల మంత్రి మానవత్వంతో చలించారు. నడరు వికలాంగుడు విజ్ఞప్తి మేరకు మంత్రి అతనికి ?5 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్ ను స్వయంగా మంత్రి లబ్ధిదారుని గ్రామానికి వెళ్ళి అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, గ్రామస్తులు ఉన్నారు.

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం మార్చి 2:- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జీవీఎంసీ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ శనివారం పత్రిక ప్రకటన ద్వారా ఆస్తి పన్ను చెల్లింపుదారులకు తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాలపై బకాయి మొత్తం పన్ను 31-03-2024 తేది లోపున చెల్లించిన యెడల వాటిపై విధించిన వడ్డీ మాఫీ పొందవచ్చునని కమిషనర్ తెలిపారు. కావున విశాఖ నగర పరిధిలోని గృహ యజమానులు, ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కమిషనర్ తెలియజేశారు.

నగర ప్రజల సౌకర్యార్థం ప్రతి వార్డు సచివాలయ పరిధిలోని ప్రతి గృహ యజమానులు, గృహం వద్దకు వచ్చే సచివాలయ కార్యదర్శి కి తమ ఆస్తి పన్ను బకాయిలను నగదు లేదా డెబిట్, క్రెడిట్ కార్డు లేదా యుపిఐ ద్వారా చెల్లింపు చేయవచ్చునని, ఐడిబిఐ సిరిపురం, ఐసిఐసిఐ ద్వారకా నగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధురవాడ, యాక్సిస్ బ్యాంక్ రామనగర్ బ్రాంచ్‌లకు సంబంధించిన పనివేళల్లో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయములలో గల సౌకర్యం కేంద్రములలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు మరియు 31-03-2024 వరకు ఆదివారం, సాధారణ సెలవు దినములలో కూడా పన్నులు చెల్లించి వడ్డీ రాయితీ పొంది విశాఖ నగరాభివృద్ధికి సహకరించవలసినదిగా కమిషనర్ పన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి చేశారు.

సీనియర్ అసిస్టెంట్ సూర్యారావు సేవలు మరువలేనివి

విజయనగరం: సీనియర్ అసిస్టెంట్‌గా ఇ.సూర్యారావు అందించిన సేవలు మరువలేనివని డిఎపిఆర్ఓ డి.రమేష్ అభినందించారు. ఆయన సుమారు 44 ఏళ్లపాటు సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘంగా సేవలందించారని చెప్పారు. విధినిర్వహణ పట్ల సూర్యారావు చూపించిన అంకితభావం ఇతరులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పౌర సంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా సేవలందించి, ఫిబ్రవరి నెలాఖరున ఉద్యోగ విరమణ చేసిన సూర్యారావును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎడి రమేష్ మాట్లాడుతూ, సూర్యారావు చేసిన సేవలను కొనియాడారు.

సన్మాన గ్రహీత సూర్యారావు మాట్లాడుతూ శాఖలో తన ఉద్యోగ జీవిత అనుభవాలను వివరించారు. తాను 44 ఏళ్లపాటు పార్ట్‌టైమ్, కంటింజెంటు, అటెండరు, టైపిస్టు, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశానని, తనకు విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. డిఇఇ ఎన్‌వి రమణ, ఏఇ (లీలక్ష్మి, పిఆర్ఓ మజ్జి వాసుదేవరావు, ఎవిఎస్ సత్యనారాయణ, రికార్డు అసిస్టెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ, సూర్యారావు అందించిన సేవలను కొనియాడారు. అతనితో తమకున్న అనుబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరగాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం వైజాగ్ పార్టీ కార్యాలయం కేంద్రంగా విలేకర్ల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముక్కలే హతమార్చింది. గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారు సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు అపారు మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక అంతర్యం ఏమిటి వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసు, మరి దాన్ని ఎందుకు దాచాలి అనుకుంటున్నారు? జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది? తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారు హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు. నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారు. కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి.15. జగన్ రెడ్డి ఇప్పటికైనా పోలీస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలి. ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలి. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదు.ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలి.వివేకాను చంపిన వారిని వదిలి పెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుంది.

పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు... హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం హత్యా రాజకీయాలకు అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం సునీతమ్మ చేస్తున్న న్యాయ పోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుంది. వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పొరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదు. కావున సునీతమ్మ న్యాయ పోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలి. మన మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలి అని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

కన్నుల పండువగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలంలోని నర్సింగబిల్లి, జట్టపురెడ్డి తుని, చింతలపాలెం గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 12వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం గ్రామ పురోహితులు గొరుగుంతల భాస్కరరావు, ఆలయ అర్చకులు వెలమూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం నర్సింగబిల్లి వెంకన్న స్వామి వారి ఆలయంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శ్రీ రత్నాకర్ గారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. దాడి రత్నాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణాన్ని తిలకించారు. స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. అనంతరం ఉత్సవ మూర్తుల పల్లకీ ఊరేగింపు గ్రామ వీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్, జట్టపురెడ్డి తుని సర్పంచి కోన నాగేశ్వరరావు అరుణ, చింతలపాలెం సర్పంచి కొట్టే రాము, జట్టపురెడ్డితుని ఎంపీటీసీ సభ్యులు షేక్ దర్గా, నర్సింగబిల్లి బాల సొసైటీ అధ్యక్షులు కసిరెడ్డి కన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు మజ్జి ప్రసాదరావు, బుదిరెడ్డి చిట్టిబాబు, కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాగిపిండి పంపిణీని ప్రారంభించిన జెసి కార్తీక్

విజయనగరం: ఎండియు వాహనాల ద్వారా రాగిపిండి పంపిణీని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ప్రారంభించారు. స్థానిక కెవిఎపురం రామమందిరం వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు రాగిపిండి ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం బలవర్ధక పోషకాహారమైన రాగిపిండిని ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. కిలో రాగిపిండి ప్యాకెట్‌కు కార్డుదారులు రూ.11 చెల్లించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. రాగిపిండి కావాల్సిన వారికి ఒక కిలో బియ్యం తగ్గించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రేషన్ సరుకుల సరఫరాను తనిఖీ చేశారు. బయోమెట్రిక్ పనిచేయనివారికి ఐరిష్ ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని వినియోగించాలని జెసి కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి కె.మధుసూదనరావు, తాశిల్దార్ ఎవి రత్నం, సిఎస్‌డిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లినరీ సెర్చ్ హబ్ మరియు తెలుగు మల్లె ఆస్ట్రేలియా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రారంభమైన సదస్సుకి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అధ్యక్షత వహించగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా అమెరికాకు చెందిన డాక్టర్ వంగూరి చిట్టెన్ రాజు, తెలుగు మల్లె అధ్యక్షులు మల్లికేశ్వరరావు కొంచాడ , ఆచార్య మలయ వాసిని విశిష్ట అతిథులుగా విచ్చేసారు. ఇటీవల డి . లిట్ సాధించిన డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతిని ఉపకులపతి ఘనంగా సత్కరించారు. సెయింట్ జోసెఫ్ కళాశాల హిందీ ఆచార్య జయలక్ష్మి అభినందన పత్రం సమర్పించారు. సదస్సులో మల్లికేశ్వరరావు గారు రచించిన తూర్పు తీరంలో తెలుగు రేఖలు గ్రంథావిష్కరణ జరిగింది. ప్రసంగిస్తూ భాషల వైశిష్ట్యాన్ని వివరిస్తూ ఇతర దేశాల్లో దాదాపు రెండు కోట్ల మంది భారతీయులం దరిని అనునంధానం చేస్తున్నది ప్రవాసి సాహిత్యమే అన్నారు. తనకు జరిగిన అభినందన సత్కారానికి డాక్టర్ లక్ష్మీపార్వతి కృతజ్ఞతలు తెలియ జేశారు. మధ్యాహ్నం నుంచి ముఖ్య వక్తలు మూడు భాషల్లో ప్రవాసీ సాహిత్యం తీరుతెన్నులపై ప్రసంగాలు చేశారు . అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు వక్తలను జ్ఞాపికలతో సన్మానించారు. దాదాపు 100 మందికి పైగా ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, సాహితీవేత్తలు పాల్గొన్నారని కన్వీనర్ ఆచార్య సీతారత్నం తెలిపారు. కో కన్వీన ర్లు ఆచార్య విజయభారతి ఆచార్య రాజమాణిక్యం కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి.... సిఐటియు

పరవాడ, (విశాఖ సమాచారమ్): నేడు చేపట్టనున్న మహా పాదయాత్ర జయప్రదం చేయండి అంటూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలని సొంత గనులు కేటాయించాలని విశాఖ పట్నంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఈనెల ముడున ఆదివారం ఉదయం 6 గంటలకు కూర్మన్నపాలెం జంక్షన్ నుండి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమై జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పాదయాత్ర ముగిస్తుందని,ఈ పాదయాత్రకు సిఐటియు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని, ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి అన్నారు. శనివారం ఎన్‌టిపిసి మెయిన్ గేట్ వద్ద కరపత్రాలను పిడుదల చేశారు. మోడీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఒక్క ప్రపర్తనంగా పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరించడం లేదా అమ్మేయాలి నిర్ణయించడం దుర్మార్గం అన్నారు పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య తగ్గిపోయి ఉపాధి రహిత అభివృద్ధి అవుతుందని దీనివల్ల పెట్టుబడిదారులు లాభాలు గడించడం తప్ప కార్మికులకు ప్రజలకు ఉపయోగపడేది ఏమీ ఉండదని అన్నారు ఉత్తరాంధ్ర ఎడారిగా మారుతుందని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకోవడానికి కార్మికులు ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని , ఈ ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని గనిశెట్టి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి .గోవిందరాజు, పి పి నాయుడు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

6న మెగా జాబ్‌మేళా

విజయనగరం: వివిధ ప్రయివేటు కంపెనీల్లో మొత్తం 910 ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 6న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రెడ్డీస్‌లో ట్రైనీ అప్రంటీస్ (90), భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూసివ్ లిమిటెడ్‌లో లోన్ ఆఫీసర్ (150), శ్రీరక్షిత బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో టెలికాలర్స్(20), డెక్సన్ ఫైన్ కెమికల్స్‌లో ట్రైనీ కెమిస్ట్, అపరేషన్స్, మెయింటనెన్స్, ప్రొడక్షన్ ఎఎస్ఎఫ్‌డి (150), హెట్రో ల్యాబ్స్ లిమిటెడ్‌లో ప్రొడక్షన్, క్యూసి, క్యూఏ, అర్%ఎ%డి, టిఎసిడి, ఐపిక్యూఏ(130), టీంలీస్ (ఎస్‌బిఐ కార్డ్)లో బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎక్జిక్యూటర్(150), ముత్తూట్ ఫైనాన్స్‌లో ప్రొబేషనర్ ఆఫీసర్, ఇంటర్న్(150), ఫ్యూషన్ మైక్రో ఫైనాన్స్‌లిమిటెడ్‌లో రిలేషన్‌షిప్ ఆఫీసర్(50), బ్రాంచ్ మేనేజర్ (20) తదితర ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు విజయనగరం, విశాఖపట్నం, హైదరాబాద్, పైడిభీమవరం, దువ్వాడ, బాచుపల్లి, తుని, ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల్లో ఆయా పోస్టును బట్టి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ఎస్ఎస్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబ్ సీకర్స్ లాగిన్‌లో నమోదు చేసుకొని, ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు విజయనగరంలోని గంటస్తంభం సమీపంలోని ఎంఆర్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకి, సంబంధిత సర్టిఫికెట్ కాపీలు, రెండు పాస్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 8919378915 నంబరుకు సంప్రదించాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అరుణ సూచించారు.

దిగ్విజయంగా కొనసాగుతున్న 10 రూపాయల భోజనాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గోపా అనుపత్రిలో, వాల్తేర్ రౌండ్ టేబుల్ సంస్థ వారు దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన, శుభ్రమైన భోజనాలను నిర్విరామంగా ప్రభుత్వ ఎక్కోరియా ఆసుపత్రిలో వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో అందిస్తున్నారు. రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు కొన్ని నెలలుగా గోపా ఆసుపత్రిలో, దూర ప్రాంతాలనుండి వచ్చిన పేషెంట్లు సహాయకుల ఇబ్బందులను గమనించి, వారికి నారాయణ సేవను అందించాలని ఉద్దేశంలో ఈ 10 రూపాయల భోజనాలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్బుల్ అహ్మద్ గారు వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పీలాను కలిసిన మాజీ మంత్రి కాణాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని స్థానిక గవరపాలెం లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ని జనసేన నాయకులు, మాజీ మంత్రి వర్యులు కొణతాల రామకృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ తరువాత నారా చంద్రబాబు నాయుడు సమావేశం అవుదామని చెప్పారని, వారితో సమావేశం అనంతరం టీడీపీ కార్యకర్తలతో సమావేశం అవుతానని తెలిపారు. అంతేకాకుండా 5వ తేదీన తరువాత బీజేపీతో పొత్తుల తరువాత సీట్ల కేటాయింపులో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు.నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే తమ లక్ష్యం అని అన్నారు.5ఏళ్లలో టీడీపీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని, వారిపై అక్రమ కేసులు బనాయించినా పార్టీని వీడలేదని అటువంటి కార్యకర్తల మనోభావాలను గౌరవించడమే తన కర్తవ్యం అని అన్నారు.పొత్తులో భాగంగా సమీకరణాలు మారే అవకాశం ఉన్నందున చంద్రబాబు నాయుడు తో సమావేశం అనంతరం చర్చిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అనకాపల్లి జిల్లాకు కేంద్ర పోలీసు దళాలు రాక

అనకాపల్లి, (విశాఖ సమావారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాకు కేంద్ర పోలీసు దళం సిఐఎస్ఎఫ్ కంపెనీ చేరుకున్నది.వీరికి అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ మెయిన్ హై స్కూల్ లో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మరియు ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా గ్రామాల్లో స్టాగ్ మార్చ్ లు, రూట్ మార్చ్ లు, వాహన తనిఖీలు, తదితర విధులు ఎన్నికలు పూర్తయినంతవరకు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా కేంద్ర పోలీసు దళాలతో జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లా లోని వివిధ పరిస్థితుల గురించి, ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఒక టీం లాగా లోకల్ పోలీస్ లతో సమన్వయం చేసుకొని పనిచేయడం గురించి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు గురించి అవగాహన కల్పించారు. వారికి వసతి సౌకర్యాలు చూపించి, లైసెన్ ఆఫీసర్లను నియమించి ఎటువంటి అవసరం ఏర్పడిన వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా వారికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు,ఏ.జి డీఎస్పీ పి.నాగేశ్వరరావు, సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అమిత్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర్రావు, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి వెండి కవచాలు అలంకరణ

అనకాపల్లి, (విశాఖ సమావారమ్): పట్టణంలో శ్రీ మద్విరాట్ పాతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 30వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాల భాగంగా శనివారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి, సిద్ధప్పకు విగ్రహాలకు భక్తులు విరాళాలు తో సుమారు 8 కేజీల వెండి కవచాలను

స్వామివారికి తయారు చేయించి అలంకరణ చేశారు.ఈనెల 8 వ తేది వీరబ్రహ్మేంద్రస్వామి వారిని రథోత్సవం ఆలయం బయలుదేరి ఆలయము నుండి బయలుదేరి పట్టణ పురవీధులు గుండా ఊరేగింపు గా కామాక్షమ్మ ఆలయానికి చేరుకుంటుంది.ఈ కార్యక్రమంలో కార్పొంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోమారి మన్మధరావు, అధ్యక్షులు వాసపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునానరమాకృష్ణ, పట్టణ కామాక్షి కార్పొంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య అవకాశం

విశాఖపట్నం, (విశాఖ సమావారమ్): ప్రతిష్టాత్మకమైన ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం రాష్ట్ర యువతకు నూతన వరంగా నిలుస్తుందని ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏయూ విద్య విభాగం ఆధ్వర్యంలో ఎడెక్స్ కోర్సుల పట్ల హర్షం వ్యక్తంచేస్తూ విద్యార్థులు థాంక్యూ సిఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అతర్జాతీయ స్థాయిలో ఏపీ యువత పోటీ పడాలని, తదనుగుణంగా వారి విద్య ప్రమాణాలు, సామర్థ్యాలు పెంపొందింప చేయడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. అందరికీ సమాన అవకాశాలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ నూతన అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా యువత ఎదగాలన్నారు.

విద్య విభాగాధిపతి అచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ ప్రతిభే కొలమానంగా కలిగిన విద్యార్థులకు అంతర్జాతీయ విద్యసంస్థలైన ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల నుంచి నేరుగా కోర్సులు చదివి సర్టిఫికేషన్ పొందే అవకాశం నేడు లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతలకు చెందిన పేద విద్యార్థులకు సైతం అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కోర్సులు పూర్తిచేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ అచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అచార్య ఏ.నరసింహా రావు, విభాగ అచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాథమిక హక్కులను హరిస్తోన్న వైసిపి ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమావారమ్): ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ ప్రజాస్వామ్యానికి మూల సూత్రం చట్టం ముందు అందరం సమాన మేనని, కానీ వైసీపీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యంగా సంక్షేమ పథకాలు ఇచ్చేటప్పుడు ప్రజల్లో పాల్గొన్న సభలలో ముఖ్యమంత్రి హోదాలో చొక్కాలు మడత పెట్టండి ఆ నీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసీపీ కార్యకర్తలు మీడియా ప్రతినిధులు, మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని, ప్రతి సభలోను ఈనాడు, ఆంధ్రజ్యోతి టీవీ 5 పేరెత్తకుండా సభ ముగించడం లేదని, అంటే వాటిపై ఆయనకి ఎంత అక్కసు ఉందో అర్థం అవుతుందని, జగన్ నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని మీడియా సంస్థలు ఎండగట్టడాన్ని జగన్ తట్టుకోలేక పోతున్నారని, అంతే కాకుండా వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు భూ కబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని మీడియాపై దాడులు చేస్తున్నారని వెంకటరావు మండి పడ్డారు. అధికార బలంతో మీడియాను అణచివేసే దాడులు చేస్తూ బలవదాలనుకోవడం చేతకాని తనం అవుతుందని, ప్రజలు పక్కన నిలుస్తున్న మీడియాపై దాడులకు పూను కోవడం బాధాకరమని, ప్రజల కోసం వినియోగించవలసిన అధికారాన్ని మీడియా నోరు నొక్కిందుకు ఉపయో గించే వికృత సంస్కృతి మరోసారి బయటపడిందని, ప్రజాస్వామ్య సంస్థలను బెదిరించేవారు నియం తలవుతారని, వారు ప్రజాస్వామ్య దాడులు కాజాలరని, ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటు ఉండదని కాలగర్భంలో కలిసిపోవాల్సిందని వెంకటరావు వ్యాఖ్యానించారు. పక్షపాతిని, పర్యావరణాన్ని, కాపాడవలసిన ముఖ్యమంత్రి తన సభలు కోసం పచ్చని చెట్లను నరికి వేస్తున్నారని, ఒక చెట్టును పెంచడానికి సంవత్సరాలు పడుతుందని, అటువంటి చెట్లను నరికి వేస్తున్నారని, ఒక చెట్టు నుంచి కొన్ని లక్షల అగ్గిపుల్లలు తయారు చేయవచ్చు ఒక అగ్గిపుల్లతో లక్షల చెట్లను కాల్చి బూడిద చేయవచ్చు ముఖ్యమంత్రి హోదాలో జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు ముందు ఉంచుతున్న విషయాలను తట్టుకోలేక అక్రమ కేసులు బనాయించడం మీడియా అధిపతి లపై అక్రమ కేసులు బనాయించి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, అమరావతి ఉద్యమాన్ని 1550 రోజులుగా చేస్తున్న దీక్షలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని దీన్ని కవరేజ్ చేస్తున్న విలేకరులపై అక్రమ కేసులు బనాయించారని, ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు, విలేకరులు, మీడియా, పత్రికలపై ప్రభుత్వం జులుం చెలాయిస్తూ పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డికి మూల్యం చెల్లించుకోక తప్పదని రానున్న ఎన్నికల్లో ఈ కలం నీ మెడకు చుట్టుకుంటుందని వెంకటరావు ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

8,400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమావారమ్): జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ , సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ లకు రాబడిన ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి.శైలజ రాణి అధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, ఉడటం గ్రామ సమీపంలో అక్రమ నాటు సారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు ఒక కేసులో 1600 లీటర్లు, కాకినాడ జిల్లా, తొండంగి మండలం, వేమవరం గ్రామ సమీపంలో 4 కేసులలో 6,800 లీటర్ల బెల్లం పులుపు మొత్తం 8,400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు.ఈ సందర్భంగా ఏ.ఈ.ఎస్ గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు దాడులు నిర్వహిస్తామన్నారు. నాటు సారా తయారీ, అమ్మకం, అక్రమ రవాణా కు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల వలన గ్రామాలకు చెడ్డ పేరు వస్తుందని మరియు శాంతిభద్రత సమస్యలు ఏర్పడు తుందని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్య కలాపాలు పాల్పడితే సమాచారం తెలియజేయాలని, అటు వంటి వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు.

ఈ దాడులలో అనకాపల్లి ఏ.ఈ.ఎస్ డి.శైలజ రాణి తో పాటు డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ షేక్ మీరా సాహెబ్, అనకాపల్లి సెబ్, కాకినాడ, డి.టి.ఎఫ్ సెబ్ ఎస్సై మహమ్మద్ అలీ, పాయకరావుపేట సెబ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్.ధర్మారావు, కాకినాడ జిల్లా, తుని సెబ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ పి.చిట్టిబాబు మరియు కాకినాడ జిల్లా తొండంగి మండలం, ఒంటిమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై వినయ్ ప్రతాప్ మరియు సిబ్బంది సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమావారమ్): ఈనెల 7వ తేదీన అనకాపల్లి లో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తో కలిసి ఏర్పాటుచేసిన వెబ్ ఎక్స్ సమావేశం లో మాట్లాడుతూ జిల్లా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. రేపటినుండి పీసినికాడ గ్రామం వద్ద ఎంపిక చేసిన స్థలంలో పూర్తిస్థాయి పనులు చేపట్టాలన్నారు. హెలిపాడ్ నిర్మాణం, సభాస్థలి ఏర్పాట్లు వేగంగా చేయాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్యం పకడ్బందీగా నిర్వహించాల నార్రు. ప్రజలు వచ్చేందుకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని మాపక దళం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వెబ్ ఎక్స్ లో అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రూ. 7,200 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన మరియు జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి

హల్దియా-బరౌనీ క్రూడ్ ఆయిల్ పైపులైన్‌ను ప్రారంభించడమైనది.

ఖరగ్‌పూర్‌లోని విద్యాసాగర్ ఇండస్ట్రియల్ పార్క్‌లో 120 టి.ఏ.సి.టి.ఏ సామర్థ్యంతో ఇండియన్ ఆయిల్ ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం

కోలకతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఓడరేవులో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కోసం జాతికి అంకితం చేయడంతోపాటు బహుళ ప్రాజెక్టులకు శంకుస్థాపన. .

రూ 2680 కోట్ల విలువైన రైలు ప్రాజెక్టులను దేశానికి అంకితం.

పశ్చిమ బెంగాల్‌లో మురుగునీటి శుద్ధి మరియు మురుగునీటికి సంబంధించిన మూడు ప్రాజెక్టుల ప్రారంభం.

"21వ శతాబ్దపు భారతదేశం శరవేగంగా పురోగమిస్తోంది. అందరం కలిసి 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని తయారు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము.

"దేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగానే పశ్చిమ బెంగాల్‌లో రైల్వేలను ఆధునీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది"

"పర్యావరణానికి అనుగుణంగా అభివృద్ధి ఎలా జరుగుతుందో భారతదేశం ప్రపంచానికి చూపించింది"

"ఒక రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ప్రారంభం ఉపాధి కోసం అనేక ద్వారాలను తెరుస్తుంది"

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని ఆరంబాగ్‌లో 7,200 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ జాతికి అంకితం మరియు శంకుస్థాపన చేశారు . నేటి అభివృద్ధి ప్రాజెక్టులు రైలు, ఓడరేవులు, చమురు పైప్‌లైన్, ఎల్‌పిజి సరఫరా మరియు మురుగునీటి శుద్ధి వంటి రంగాలకు సంబంధించినవి .

ఈ సమావేశంలో ప్రసంగించిన ప్రధాన మంత్రి 21వ శతాబ్దపు భారతదేశం వేగవంతమైన వృద్ధిని మరియు 2047 నాటికి భారతదేశాన్ని వీక్షించాలనే నిర్ణయాన్ని ప్రస్తావించారు. యువకులు , మహిళలు, రైతులు మరియు పేదల సాధికారత ప్రాధాన్యతలను పునరుద్ఘాటించారు. "మేము ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తాం మరియు దాని ఫలితాలు ఇప్పుడు ప్రపంచానికి కనిపిస్తున్నాయి" అని ఆయన అన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడడం ప్రభుత్వ దిశ, విధానాలు, నిర్ణయాల సమ్యతను సూచిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. వీటన్నింటికీ ప్రధాన కారణం మంచి ఉద్దేశాలు మాత్రమే అని తెలిపారు.

7,000 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ ఈ ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని మరియు రైలు, ఓడరేవులు, పెట్రోలియం మరియు నీటి శక్తి రంగాలను కలిగి ఉన్న పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి శంకుస్థాపన చేశామని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. ప్రధాన మంత్రి ఈ ప్రాంతంలో పర్యాటకం మరియు పరిశ్రమలను ప్రోత్సహిస్తూ రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి ఝర్‌గ్రామ్ - సల్బనీలను కలుపుతూ మూడవ రైలు మార్గాన్ని ప్రస్తావిస్తూ "దేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగానే పశ్చిమ బెంగాల్‌లో రైల్వేలను ఆధునీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది" అని తెలియజేశారు. దీనితో పాటు సోందాలియా - చంపాపుకూర్ మరియు దంకుని - భట్నాగర్ - బల్రికూరి రైలు మార్గాల డబ్లింగ్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు . కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అభివృద్ధి ప్రాజెక్టులు మరియు రూ. 1,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన మరో మూడు ప్రాజెక్టుల గురించి కూడా ప్రధాన మంత్రి మాట్లాడారు .

హల్దియా బరౌనీ క్రూడ్ పైప్‌లైన్‌ను ఉదాహరణగా చూపుతూ "పర్యావరణానికి అనుగుణంగా అభివృద్ధి ఎలా జరుగుతుందో భారతదేశం ప్రపంచానికి చూపించింది" ప్రధాని మోదీ అన్నారు. ముడి చమురు బీహార్, జార్ఖండ్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్ మొదలైన నాలుగు రాష్ట్రాల ద్వారా మూడు శుద్ధి కర్మాగారాలకు పైప్‌లైన్ ద్వారా రవాణా చేయబడుతుందని తత్ఫలితంగా పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్ వల్ల 7 రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని తద్వారా ఈ ప్రాంతంలో ఎల్‌పిజి అవసరాలను తీర్చుతుందని తెలిపారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్ల వల్ల అనేక జిల్లాల్లో లక్షలాది మందికి ప్రయోజనం చేకూరనుంది.

పశ్చిమ బెంగాల్‌లో రైల్వేల అభివృద్ధికి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 13,000 కోట్లకు పైగా కేటాయింపులు జరిగాయని , ఇది గతంలో 2014 మునుపటి సంవత్సరాల కంటే కేటాయింపులో మూడు రెట్లు ఎక్కువ అని ప్రధాని తెలియజేస్తూ "ఒక రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టును ప్రారంభించడం వలన ఉపాధి కల్పనకు అనేక ద్వారాలు మార్గాలు తెరుచుకున్నాయి" అని ప్రధాని ఉద్ఘాటించారు. రైలు మార్గాల విద్యుదీకరణ, ప్రయాణీకుల సౌకర్యాల పెంపుదల మరియు రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు . ప్రధాన మంత్రి గత 10 సంవత్సరాలలో పూర్తయిన పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో 3,000 కి.మీ కంటే ఎక్కువ రైలు మార్గాలను విద్యుదీకరించడం జరిగిందని, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తారకేశ్వర్ రైల్వే స్టేషన్‌ను పునరాభివృద్ధి చేయడంలో సహా దాదాపు 100 రైల్వే స్టేషన్‌లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు, 150 కంటే ఎక్కువ కొత్త రైలు సర్వీసుల ప్రారంభోత్సవం మరియు 5 నూతన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభం చేయడం జరిగిందని తెలియజేశారు.

ఎక్షిత్ భారత్ తీర్మానాలు సాకారం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి, నేటి అభివృద్ధి పథకాల కోసం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద బోస్ మరియు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆస్తి పన్ను బకాయిలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అధిక మొత్తంలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై దృష్టి పెట్టిన సర్కారు.. అందులో భాగంగా ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిలు చెల్లించిన వారికి వడ్డీ మాఫీ చేస్తామని,ఈ మేరకు ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు యలమంచిలి మున్సిపల్ కమీషనర్ కె.ఎస్.కొండలరావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భవనాలు, ఖాళీస్థలాల ఆస్తిపన్నుల బకాయిలను మార్చి నెలాఖరులోగా ఒకేసారి చెల్లించే వారికి మున్సిపల్ శాఖ ఈ వెసలుబాటు కల్పించిందన్నారు.కరోనా మహమ్మారితో పాటుగా ఆస్తిపన్ను రివిజన్ కారణంగా పట్టణంలో అధిక మొత్తంలో 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తిపన్ను బకాయిలను ఒకేసారి చెల్లించినవారికి వడ్డీ మాఫీ చేయనున్నట్లు తెలిపారు. మార్చి 31వ తేదీలోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ వర్తిస్తుందన్నారు.పన్నులను ప్రజల తమ వార్డు సచివాలయంలో కానీ,మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు కానీ లేదా ఆన్లైన్ లో కానీ చెల్లించాలని కోరారు.

సచివాలయాలు దేవాలయాలు వంటివి : మంత్రి బొత్స

విజయనగరం: ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం అవుతాయనే నమ్మకం తో దేవాలయాలకు వెళతారని, గ్రామాల్లో అదే నమ్మకం తో సచివాలయాలకు వెళుతున్నారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతి గ్రామం లో కనీసం 30 మంది సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ, ఏ ఎన్ ఎం లు సేవలందిస్తున్నారని, గతంలో కార్యాలయాల చుట్టూ తిరిగే వారని, ఇపుడు ఇంటికే వచ్చి సేవలందిస్తున్నారని అన్నారు. గజపతినగరం మండలం గంగచోళపేట లో ఆర్.బి.కె ను, వెల్నెస్ కేంద్రాన్ని, గంగాచోల్ల పేట-బట్రూవాడ గ్రామాల మధ్య చెంపావతి నది పై 4.30 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మించిన వంతెనను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ లో మంత్రి బొత్స మాట్లాడుతూ దళారీలు లేకుండా నేరుగా లబ్ధి దారుల భాతాల్లోనే నిధులు పడుతున్నాయని, దీనికి కారణం మన సచివాలయ వ్యవస్థ అంత పటిష్ఠంగ ఉండడమేనని అన్నారు. ఇంటింటికీ వెళ్లి వారి అవసరాలను, వారి కష్టాలను తెలుసుకునే సచివాలయ ఉద్యోగులు ఉన్నత చదువులు చదివి వారి ప్రతిభ తో వచ్చిన వారేనని తెలిపారు. సచివాలయం లో మీరిచ్చే వినతులు ఏమైనా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి వెంటనే మంజూరై వస్తాయని అన్నారు. పింఛన్ కోసం గ్రామంలో 8 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వారికి జూన్ నుండి పింఛన్ అందుతుందని తెలిపారు. ఏ ఒక్కరూ చేయి చాపి ఇంకొక్కరిని అడగ కూడదని భావించి, మీ అందరి ఆత్మ గౌరవం పెంచిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని, వారికి మద్దతు నివ్వాలని గ్రామస్తులను కోరారు. గతంలో మూడు సార్లు మంత్రిగా పనిచేసినా ఎన్నడూ ఇవ్వని సంతృప్తి ఈ ఐదేళ్లలో తనకు లభించిందని, ముఖ్యమంత్రి ఒక కొడుకులా, ఒక తండ్రిలా అందరికి సహాయ పడుతున్నారని వారికి అందరి ఆశీసులు అందించాలని కోరారు.

సభాధ్యక్షత వహించిన శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య మాట్లాడుతూ 5 ఏళ్లలో ఈ గ్రామానికి 14 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని, మండలం లోని అన్ని సచివాలయ భవనాలను పూర్తి చేయడం జరిగిందని, జేజేఎం క్రింద ఇంటింటికీ కుళాయిలు వేసే కార్యక్రమం లో ట్యాంక్ లు పూర్తి చేశామని తెలిపారు. బట్రవాడ గ్రామానికి వంతెన , నాడు నేడు క్రింద ఒక ప్రాథమిక, ఒక ఉన్నత పాఠశాలలు నిర్మించామన్నారు. ఎన్నో ఏళ్ల కళ గ్రీన్ ఫీల్డ్ హై వే ను తీసుకు వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని , మనం ఏం కోరినా ఇచ్చే ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి డా.సురేష్ బాబు, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, బొబ్బిలి ఆర్.డి.ఓ కె.సందీప్, తహసీల్దార్ రమేష్, ఎంపిడిఓ జయంత్ ప్రసాద్, బెల్లాన జ్ఞాన దీపిక, జెడ్పిటిసి గార తౌడు, సర్పంచ్ సంగమయ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

జనం : తేది: 02-09-1942

మరణం : తేది: 22-02-2024

బెవర పుణ్యవతి

మా తల్లిగారైన బెవరి పుణ్యవతి

22-02-2024 గురువారం నాడు స్వర్గస్థులైనారు

పెద్దకార్యం : 04-03-2024 సోమవారం వారం

మీ ప్రతి ఆలోచన మా గురించే అని మురిసిపోయే వాళ్ళం..కానీ ప్రతి ఆలోచనను మాకు జ్ఞాపకంగా మిగులుస్తారని అనుకోలేదు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కాశీ విశ్వేశ్వరుని కోరుకుంటూ శోకతప్త హృదయాలతో.....

కుమారులు	కోడళ్లు	కూతుళ్లు	అల్లుళ్లు
సత్యానంద్ (బాబూదేవ్)	రేఖ	యశోద	(లేటు) నాగభూషణం
రాజ్‌కుమార్ దేవ్	మనీషా	ఛాయారాణి	రామ్‌దేవ్
శ్యామ్ కుమార్ దేవ్	భారతి	తమ్ముడు: మరువాడ వాసుదేవరావ్	

మనవలు, మనుమరాళ్లు మరియు యావత్ కుటుంబ సభ్యులు

కీ॥శే॥ సామురౌతు సూరమ్మ గారు

జనన: 01-01-1942 మరణం:22-02-2024

శ్రద్ధాంజలి

మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం..
అనురాగానికి చిరునామా మీ హృదయం.. మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం..
నడిచిన ప్రతిదారి సదాశయం... చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం..
మీరే మాకు మార్గదర్శి..ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి..
జీవనజ్యోతిగా ఆఖరి వరకు దారి చూపారు.. అలసిసొలసిపోయి..
శ్రమించిన మీ పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ...
మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ... మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ...శోకతప్త హృదయాలతో...మీ కుటుంబ సభ్యులు...

కుమారులు - కోడళ్లు

కీ॥శే॥సామురౌతు ధనుంజయనాయుడు-కీ॥శే॥సత్యవతి

సామురౌతు సింహాద్రినాయుడు-పద్మావతి

సామురౌతు వెంకటేశ్వర్లు - నీలవేణి

-: మనుమలు-మనుమరాండ్రు :-

శ్రావణి-యామిని-నివేదిత
అవినాష్-చరణ్

-: బావలు-తోడుకోడళ్లు :-

త్రినాథం-కృష్ణమూర్తి-బలరాం
కళావతి-సత్యవతి-అప్పలనర్సమ్మ

-: తోడుకోడళ్ల కుమారులు-కోడళ్లు :-

సామురౌతు శంకరరావు-దుర్గ, సామురౌతు తిరుపతిరావు-హైమావతి,
సామురౌతు మన్మధరావు-పావని, సామురౌతు మురళి-అలేఖ్య
సామురౌతు సురేష్-భవాణి, సామురౌతు నరేష్-మేరీ

-: తోడుకోడళ్ల మనుమలు-మనుమరాండ్రు :-

సామురౌతు వెంకటరమణ-గోపీనాథ్,
సాయికీర్తన-సాయిప్రణవి
నిఖిల్-నిఖిత, యోగేంద్ర-శరణ్య,
తరుణ్-చరణ్‌తేజ్, భ్రాతి

మరియు బంధువులు-కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : తే.04-03-2024బి సోమవారం , పార్వతీపురం మండలం,
పెదబొండపల్లి మా స్వగ్రామంలో జరుగును.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676